ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
www.andhrajyothy.com
కామారెడ్డి
16
సోమవారం 28 ఆగస్టు 2017










బీసీ వసతి గృహాల్లో..
బయోమెట్రిక్!

జిల్లాలోని బీసీ వసతి గృహాల్లో ఇక బయోమెట్రిక్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఇందుకు సంబంధించిన కంప్యూటర్లు, ప్రింటర్లు, బయోమెట్రిక్ యంత్రాలు జిల్లాకు చేరుకున్నాయి. సెప్టెంబరు మొదటివారం నుంచే ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఎస్సీ వసతి గృహాల్లో ఈ విధానాన్ని అమలు చేయడంతో విద్యార్థుల హాజరు శాతం పెరగడమే కాక అక్రమాలకు అడ్డుకట్ట పడింది. బీసీ వసతి గృహాల్లో అధికారుల పర్యవేక్షణ లేక అధికారులు ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల సంఖ్యను ఎక్కువగా చూపించి కాస్మొటిక్ చార్జీలు, దుప్పట్ల నిధులు పక్కదారి పట్టిస్తున్నారు. దీన్ని అరికట్టేందుకు బయోమెట్రిక్ విధానమే సరైన మార్గమని ప్రభుత్వం తలచి బీసీ వసతి గృహాల్లో కూడా బయోమెట్రిక్ విధానాన్ని త్వరలో ప్రవేశపెట్టనుంది.

2

- ఇక అక్రమాలకు అడ్డుకట్ట
- సులువుగా అధికారుల పర్యవేక్షణ
- డుమ్మా కొట్టే వసతి గృహ అధికారుల్లో గుబులు
- జిల్లాకు చేరిన బయోమెట్రిక్ యంత్రాలు
- త్వరలోనే జిల్లాలో అమలు

నిండుకుండలా..
పోచారం ప్రాజెక్టు!



- భారీ వర్షాలు కురవడంతో ప్రాజెక్టులోకి చేరిన వరద నీరు
- పూర్తి నీటి సామర్థ్యం 20.5 అడుగులు కాగా.. ప్రస్తుతం 20.2 అడుగులకు చేరుకున్న నీటి మట్టం
- త్వరలో గేట్లు ఎత్తే అవకాశం

16

నరకప్రాయంగా..
నవోదయ దారులు!

- క్యాంపస్‌లో ఎటు చూసినా అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్న దారులు
- మరమ్మతులు చేయించని అధికార యంత్రాంగం
- ఇబ్బందుల్లో సిబ్బంది, విద్యార్థులు
- ఇదీ నవోదయ పాఠశాల ఆవరణ దుస్థితి

3



వసతి గృహాల్లో..
కూరగాయల పెంపకం



జుక్కల్ బీసీ వసతి గృహ ఆవరణలో సాగు చేసిన బెండకాయలు

2

- జిల్లాలో 54 వసతి గృహాల్లో కూరగాయల సాగు
- సేంద్రియ పంటలతోనే ఆరోగ్యం
- విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకే హాస్టళ్లలో న్యూట్రిషన్ గార్డెన్‌లు

వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించే ముఖ్య ఉద్దేశంతోనే హాస్టళ్లలో కూరగాయల సాగును చేపట్టారు. జిల్లాలో 95 వసతి గృహాలు ఉండగా.. 54 వసతి గృహాల్లో కూరగాయల పెంపకాన్ని ప్రారంభించారు. ప్రతీరోజు ఇక్కడ పండించిన కూరగాయలతోనే విద్యార్థులకు భోజనాన్ని అందిస్తున్నారు. మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆదేశంతో.. కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని పంటల సాగుపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు.

మద్నూర్ బీసీ వసతి గృహం ఆవరణలో ఆకు కూరలు





ఇక బయోమెట్రిక్!

- బీసీ వసతి గృహాల్లో అక్రమాలకు అడ్డుకట్ట
- దుమ్మాకొట్టే అధికారుల్లో గుబులు

కామారెడ్డి : ప్రభుత్వం ఎస్సీ వసతి గృహాల్లో రెండేళ్ల క్రితం నుంచే బయోమెట్రిక్ విధానం అమలుచేయడంతో విద్యార్థుల హాజరు శాతంతో పాటు, అక్రమాలకు అడ్డుకట్ట పడింది. ఫలితంగా బీసీ వసతి గృహాల్లోనూ ఈ విధానం ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో వసతి గృహాల్లో చోటు చేసుకుంటున్న అక్రమాలకు కళ్లెం పడనుంది. ప్రస్తుతం వసతి గృహాల నిర్వాహకులు సమయపాలన పాటించకపోవడంతో పాటు స్థానికంగా ఉండడం లేదు. అధికారులు పర్యావేక్షణ కొరవడడంతో ఇష్టం వచ్చినప్పుడు వస్తూ వెళ్తున్నారు. ఈ క్రమంలో ఆయా వసతి గృహాల్లో బయోమెట్రిక్ అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎస్సీ వసతి గృహాల్లో రెండేళ్లుగా అమలులో ఉంది. సత్ఫలితాలు రావడంతో, ఈ విద్యా సంవత్సరం నుంచే బీసీ వసతి గృహాల్లో అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో సెప్టెంబర్ మొదటి వారం నుంచి బయోమెట్రిక్ ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందుకోసం అవసరమున్న కంప్యూటర్లు, ప్రింటర్లు, బయోమెట్రిక్ యంత్రాలు జిల్లాకు చేరుకున్నాయి. వసతి గృహాల్లో విద్యార్థులు తక్కువగా ఉన్నా హాజరు శాతం ఎక్కువగా చూపించి కాస్మోటిక్ చార్జీలు, దుప్పట్ల నిధులు కాజేసేవారు. ఉద్యోగులు సక్రమంగా విధులకు హాజరుకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించేవారు. ఈ విధానంతో ఇలాంటి అక్రమాలకు తెరపడనుంది.

జిల్లాలో 1675 మంది విద్యార్థులు..

జిల్లాలో 18 ప్రిమెట్రిక్, 8 పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలుండగా గతేడాది 1400 మంది విద్యార్థులు వసతి పొందారు. వీటిలో పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల్లో 716 మంది, ప్రిమెట్రిక్ వసతి గృహంలో 684 మంది ఉండేందుకు అవకాశం కల్పించారు. ఈ ఏడాది ఇప్పటివరకు 275 మంది విద్యార్థులు చేరారు. వీటిపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వసతి గృహాల వార్డెన్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతోపాటు చాలా చోట్ల మెనూ ప్రకారం భోజనం అందించడంలేదు. ప్రవేశం పొందిన విద్యార్థులు రోజుల తరబడి వసతి గృహాలకు హాజరుకాకున్నా నిర్వాహకులు పూర్తి స్థాయిలో హాజరు శాతం నమోదు చేస్తూ నిధులు కాజేస్తున్నారు. కాస్మోటిక్ చార్జీలు, దుప్పట్లతో పాటు తప్పుడు లెక్కలు చూపుతూ అక్కమాలకు పాల్పడుతున్నారు. వసతి గృహాలు పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారులు 'మామూలు'గా వ్యవహరించడంతో అక్రమాలకు అడ్డూ అదుపులేకుండా పోతోంది. పలువురు వార్డెన్లు విధులకు హాజరు కాకుండా, అటెండర్లు, కుక్‌లే వసతి గృహాలను నిర్వహిస్తున్నారు. ఇలాంటి బయోమెట్రిక్‌తో పాటు కంప్యూటర్, ప్రింటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

అక్రమాలకు తెర..

వసతి గృహాల్లో బయోమెట్రిక్ విధానం అమలుతో అక్రమాలకు తెరపడనుంది. బయోమెట్రిక్ విధానంలో వేలిముద్రతో యంత్రాన్ని ఓపెన్ చేస్తారు. విద్యార్థులు ప్రతి రోజు ఉదయం అల్పాహారం చేసే ముందు మధ్యాహ్న భోజనానికి ముందు రెండు సార్లు బయోమెట్రిక్ యంత్రంపై వేలిముద్రలు నమోదు చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో హాజరుశాతం నమోదవుతుంది. మండలస్థాయి నుంచి రాష్ట్రస్థాయి అధికారులకు ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. దీంతో వసతి గృహాల నిర్వాహకులు సమయపాలన పాటించడంతోపాటు విద్యార్థుల హాజరు శాతం పెరగనుంది. విద్యార్థులకు అందించే భోజనం, ఇతరసామగ్రి లెక్కలు పక్కాగా ఉంటాయి.



జిల్లాలోని బీసీ వసతిగృహాల్లో బయోమెట్రిక్ విధానం అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే బయోమెట్రిక్ మిషన్లు, వచ్చాయి. జిల్లాలోని వసతి గృహాల్లో అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగడంతో బిగించలేదు.

త్వరలోనే అమలు చేస్తాం..

త్వరలోనే వసతి గృహాల్లో బయోమెట్రిక్ మిషన్లు బిగిస్తాం. ఈ విధానం అమలైతే వసతి గృహ నిర్వాహకుల్లో జవాబుదారీతనం పెరగడంతోపాటు విద్యార్థుల హాజరు శాతం పెరగుతుంది.

– దేవిదాస్, జిల్లా బీసీ సంక్షేమాధికారి, కామారెడ్డి

- వసతి గృహాల్లో పండిన కూరగాయలతోనే వంటలు
- రాష్ట్రంలోనే కామారెడ్డి జిల్లాలో ప్రారంభం

బీసీ వసతి గృహాలు ఇక.. న్యూట్రిషన్ గార్డెన్‌లు

కామారెడ్డి: పౌష్టికాహారంతోనే అనారోగ్యాలను పారద్రోలవచ్చని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి పదే పదే తన ప్రసంగాల్లో వివరిస్తుండడంతో ఆయన స్వంత జిల్లాలోనే సంక్షేమ, గురుకుల వసతి గృహాల్లో న్యూట్రిషియన్ గార్డెన్‌లను ఏర్పాటు చేయాలని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి కలెక్టర్ సత్యానారాయణను ఆదేశించడంతో జిల్లాలో న్యూట్రిషియన్ గార్డెన్‌ల ఏర్పాటుకు బీజం పడింది. రాష్ట్రంలోనే జిల్లాలో న్యూట్రిషియన్ గార్డెన్‌ల ఏర్పాటు వసతి గృహాల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ చొరవ చూపడంతో జిల్లాలో పలు వసతి గృహాల్లో న్యూట్రిషియన్ గార్డెన్‌ల ఏర్పాటు జరుగుతుంది. జిల్లాలో 95 వసతి గృహాలుండగా 54 వసతి గృహాల్లో న్యూట్రి షియన్ గార్డెన్ పనులు ప్రారంభమయ్యాయి. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల జిల్లా కేంద్రంలోని గిరిజన బాలికల వసతి గృహంలో మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతులతో కూరగాయల సాగు చేపట్టి విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. వసతి గృహంలో ఉండే విద్యార్థులకు పురుగుల పట్టిన కూరగాయలు, నాణ్యత లేని కూరగాయలు అందించడం వల్ల పౌష్టికాహార లోపంతో పలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉంటుందని అన్నారు. ఉదాహరణకు సిక్కిం రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోని ప్రతి వసతి గృహ అధికారులు ముందుకు వచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న న్యూట్రిషియన్ గార్డెన్‌ల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. జిల్లాలో 19 వసతి గృహాల్లో న్యూట్రిషియన్ గార్డెన్‌ల ఏర్పాటు పూర్తి కావడంతో అక్కడ సత్ఫలితాలను ఇస్తున్నాయి. మరో 20 వసతి గృహాల్లో న్యూట్రిషియన్ గార్డెన్ పనులు కొనసాగుతున్నాయి. మరో 15 వసతి గృహాల్లో న్యూట్రిషియన్ గార్డెన్ పనులు చేపట్టాల్సి ఉంది. ఆరోగ్య వంతమైన సమాజాన్ని తయారుచేయడానికి సేంద్రియ పద్దతిలో పండించిన పంటలు తీసుకుంటేనే రోగాలు దూరమవుతాయని ముఖ్యమంత్రి కేసీఆర్ భావిస్తున్నందున రాష్ట్ర వ్యాప్తంగా సేంద్రియ పద్ధతిలో వ్యవసాయ సాగు కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని మంత్రి పోచారం పదే పదే గుర్తు చేస్తున్నారు. ఆయన మాటలకు జిల్లాలోని మారుమూల మండలాలైన జుక్కల్, మద్నూర్, బిచ్కుంద, పిట్లం, పెద్దకోడప్‌గల్, బీసీ వసతి గృహాల అవరణలో న్యూట్రిషియన్ గార్డెన్‌లను స్థానిక వసతి గృహ సంక్షేమాధికారులు జిల్లా బీసీ సంక్షేమాధికారి దేవిదాస్ సూచనలతో తూచా తప్పకుండా అమలు చేస్తున్నారు. జుక్కల్ బీసీ వసతి బాలుర వసతి గృహంలో ప్రస్తుతం బెండకాయలు, వంకాయలు కాత కాస్తున్నాయి. విద్యార్థులకు కూరగాయలు అందుబాటులోకి వచ్చాయి. అలాగే బిచ్కుంద, మద్నూర్ వసతి గృహాల్లో పాలకూర, బెండకాయ, వంకాయ కూరగాయల సాగును వసతి గృహ అధికారులు చేపట్టారు. వసతి గృహాల్లో లభిస్తున్న కూరగాయలతోనే విద్యార్థులకు వంటలు చేసి పెడుతున్నారు. జుక్కల్ మండలంలో 2 బీసీ వసతి గృహాలు, మద్నూర్‌లో 2, బిచ్కుందలో 2, పిట్లంలో 1, పెద్ద కోడప్‌గల్‌లో 1, వసతి గృహాల్లో ప్రస్తుతం న్యూట్రిషియన్ గార్డెన్‌ల ఏర్పాటు జరగడంతో కూరగాయలు కూడా విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. జిల్లాలో బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ వసతి గృహాల్లో కూడా న్యూట్రిషియన్ గార్డెన్‌ల ఏర్పాటుకు కలెక్టర్ సూచనల మేరకు జిల్లా సంక్షేమాధికారులతో పాటు వసతి గృహ అధికారులు చొరవ చూపుతున్నారు. రాష్ట్రస్థాయిలోనే జిల్లా వసతి గృహాల ఆవరణలో న్యూట్రిషియన్ గార్డెన్‌ల ఏర్పాటులో ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తున్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం..



వసతి గృహాల సమీపంలో న్యూట్రిషియన్ గార్డెన్‌ల ఏర్పాటుతో గార్డెన్‌లో పండించిన కూరగాయలు నాణ్యమైనవి, తాజా కూరగాయలు ఉండడంతో విద్యార్థులకు పౌష్టికాహారం మరింత నాణ్యంగా లభించే అవకాశం ఉంటుంది. ఇది మంచి అలోచన. వసతి గృహాల అవరణలో న్యూట్రిషియన్ గార్డెన్‌ల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపుతున్నాం.

– నాగమణి, బాలికల వసతి గృహ సంక్షేమాధికారి, కామారెడ్డి



జుక్కల్ బీసీ వసతి గృహం ఆవరణలో సాగు చేస్తున్న బెండకాయలు

నరకప్రాయంగా నవోదయ దారులు

● క్యాంపస్‌లో అస్తవ్యస్తంగా దారులు ● మరమ్మతులు చేయించని అధికార యంత్రాంగం ● ఇబ్బందుల్లో సిబ్బంది, విద్యార్థులు

నిజాంసాగర్: జవహర్ నవోదయ విద్యాలయ ఆవరణ దారులన్నీ అస్తవ్యస్తంగా మారాయి. ఈ రహదారులకు మరమ్మతులు చేయించాలనే కనీస ఆలోచన అధికార యంత్రాంగానికి లేకుండా పోయింది. దీంతో విద్యార్థులతో పాటు సిబ్బంది నరకయాతన పడుతున్నా నవోదయ విద్యాలయ అధికార యంత్రాంగం చూసీ చూడనట్లుగా వ్యవహరించడం గమనార్హం. 1986సంవత్సరంలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామ శివారులో నెలకొల్పారు. ఆరు సంవత్సరాల పాటు అరకోర వసతుల మధ్య కొనసాగిన ఈ పాఠశాల అచ్చంపేట శివారులోనే 30 ఎకరాల విస్తీర్ణంలో 1992వ సంవత్సరంలో విద్యాలయ భవన సముదాయాన్ని నిర్మించారు. విద్యాలయ భవన సముదాయాలు ఉన్న ఆవరణలో ఉన్న దారులను బీటీ రోడ్లుగా మార్చారు. పది కాలాల పాటు ఉండాల్సిన ఈ దారుల నిర్వహణ పట్ల అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంభించడంతో ఈ దారులు అస్తవ్యస్తంగా మారాయి. బీటీ రోడ్డుపై నిర్మాణం చేసిన బీటీ పెచ్చులూడీ కంకర తేలిపోయి అధ్వాన స్థితికి చేరుకోవడంతో వర్షాకాలం కురిసిన వర్షాలకుదారులు బురదమయమవుతున్నాయి. పాఠశాల ఆవరణలో నూతనంగా డార్మెటరీల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. ఈ నిర్మాణం కోసం పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ ముడి సరుకును లారీలపై తీసుకరావడంతో ఈ రహదారులు ధ్వంసమయ్యాయి. దీంతో విద్యాలయ అధికారులు రోడ్డుపై మట్టి వేసి తాత్కలిక మరమ్మతులు చేపట్టారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దారులపైన వేసిన మట్టి బురదమయం



విద్యార్థులు మరుగుదొడ్లకు వెళ్లే దారిలో నిలిచిన వర్షపు నీరు

కావడంతో ఈ దారులపై నడవడానికి విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ఇబ్బందులు పడుతున్నా విద్యాలయ అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం నవోదయ విద్యాలయంలో ప్రాంతీయస్థాయి ఖోఖో పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ క్రీడలకు రాష్ట్రంతో పాటు ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాల నుంచి ఆరు క్లస్టర్‌లకు చెందిన 400 మంది క్రీడాకారులు హాజరయ్యారు. విద్యాలయ దారులు అస్తవ్యస్తంగా ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బాలికల డార్మెటరీ, మెస్‌కు వెళ్లే దారితో పాటు సిబ్బంది క్వార్టర్‌లకు వెళ్లే దారి విద్యార్థుల మరుగుదొడ్ల వద్ద ఉన్న బీటీ రోడ్డు గుంతల మయం కావడంతో అధికారులు మట్టిని పోయడంతో అది బురదమయమైంది. దీంతో విద్యార్థులు తరగతి గదులకు, సిబ్బంది నివాస గృహాలకు వెళ్లడానికి జంకుతున్నారు. 30 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ పాఠశాల ఆవరణమంతా పిచ్చి మొక్కలతో నిండి ఉంది. పాఠశాలల్లో 480 మంది బాలబాలికలు 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యాభ్యాసం చేస్తున్నారు. రాత్రివేళలో మెస్‌తో పాటు వసతి గృహాలకు వెళ్లేందుకు విద్యార్థులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బయటకు వెళ్లాల్సి వస్తోందని విద్యార్థులు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. అస్తవ్యస్తంగా మారిన దారుల విషయమై ప్రిన్సిపాల్ శేఖర్‌బాబును 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా ఆయన సమాధానాన్ని దాటవేశారు.

గిరిజన వసతి గృహాలను సందర్శించిన కలెక్టర్



బాలుర వసతి గృహంలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

కామారెడ్డి: విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని కలెక్టర్ సత్యనారాయణ వసతి గృహ విద్యార్థులకు సూచించారు. ఆదివారం ఆయన జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర, బాలికల వసతి గృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు కలెక్టర్ పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థుల సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. బాలికల వసతిగృహంలో ఇంటర్, డిగ్రీ కళాశాల విద్యార్థినులతో మాట్లాడారు. విద్యార్థులకు ఆరు సూత్రాలను ప్రశ్నల రూపంలో అడిగి వాటికి జవాబులు తెలుసుకున్నారు. విద్యార్థుల ఇంటిలో ఏ సమస్య ఉందని, సమాజంలో ఎదుర్కొంటున్న సమస్య, హాస్టల్ చదువుకోవడం ఇబ్బందులు, కెరీర్ లక్ష్యం, రోజుకు ఎన్ని సార్లు కోపం వస్తుంది లాంటి ప్రశ్నలను కలెక్టర్ అడిగారు. వసతి గృహంలో వంటకాల పరిస్థితిని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత వసతి గృహ సంక్షేమాధికారి స్వప్నను వంటకాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బాలికలు మంచిగా చదువుకోని భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు. అనంతరం గిరిజన బాలుర కళాశాల వసతి గృహాన్ని సందర్శించారు. పరిసరాలను, రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్‌లోని వివరాలకు, బాలుర వివరాలకు తేడా ఉండడంపై వార్డెన్ పవన్‌ను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమాధికారి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

'సెప్టెంబరు 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి'

కామారెడ్డి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు కామారెడ్డి జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ప్రతినిధులు ఆదివారం జిల్లా కేంద్రంలో డీఎస్పీ ప్రసన్నరాణికి వినతిపత్రాన్ని అందజేశారు. జిల్లా కేంద్రంలో 1న జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని కోరారు. అనంతరం టీఎన్‌జీవో భవనంలో జరిగిన సమావేశం లో డీటీఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు విజయరామరాజు, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు దేవుళా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 17 సంవత్సరాలుగా నిరాటంకంగా అమలు చేస్తున్న నూతన కాంట్రీ బ్యూటరీ పెన్షన్ విధానాన్ని సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సెప్టెంబరు 1న చేపట్టనున్న సామూహిక ధర్నాలో జిల్లాలోని ఉపాధ్యాయులందరూ పాల్గొని నల్లబ్యాడ్జిలు ధరించి ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

'డిటెన్షన్' అమలు చేస్తే మరో ఉద్యమం తప్పదు


- ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేణు

కామారెడ్డి: కేంద్ర ప్రభుత్వం డిటెన్షన్ విధానాన్ని అమలు చేస్తే మరో ఉద్యమం తప్పదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేణు అన్నారు. ఆదివారం ఆయన జిల్లా కేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో జిల్లా కార్యవర్గం సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. డిటెన్షన్ విధానాన్ని అమలు చేస్తే మరో ఉద్యమం తప్పదు అని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే సంస్కరణల వల్ల విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమవుతుందని ఆరోపించారు. ఈ విధానంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డిటెన్షన్ విధానం విద్య హక్కు చట్టంలో గల ఆర్టికల్ 16, 17లను అతిక్రమించడమేనని అన్నారు. తక్షణమే ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన తప్పదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 4,637 ప్రభుత్వ పాఠశాలను మూసివేసిందన్నారు. అద్దె భవనాల్లో అరకోర వసతుల మధ్య గురుకులాల నిర్వాహణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెలిమెల భానుప్రసాద్, జిల్లా సహాయి కార్యదర్శి నరేష్, జిల్లా కోశాధికారి పృధ్వీరాజ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

'సాగర్'లోకి తగ్గిన వరద

నిజాంసాగర్: నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీరు ఆదివారం నాటికి తగ్గుముఖం పట్టింది. ఎగువ ప్రాంతాల నుంచి 824క్యూసెక్కుల వరద నీరు వస్తుంది. నిజాంసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1405అడుగులకు గాను ప్రస్తుతం 1384.50 అడుగుల సామర్థ్యానికి చేరుకుంది. ప్రస్తుతం ప్రాజెక్టులో 2.820టిఎంసీల నీరు నిల్వ ఉంది. కళ్యాణి రిజర్వాయర్‌లోకి 179క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో 179 క్యూసెక్కుల వరద నీటిని నిజాంసాగర్ ప్రధాన కాలువలోకి మళ్లీస్తున్నారు. సింగీతం రిజర్వాయర్‌లోకి ఎగువ ప్రాంతాల నుంచి 1,563క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో రిజర్వాయర్ వరద గేట్లను ఎత్తి ప్రదాన కాలువలోకి 1563 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కళ్యాణి, సింగీతం రిజర్వాయర్ నుంచి విడుదల చేస్తున్న వరద నీటితో ప్రధాన కాలువ ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈ నీటితో ప్రధాన కాలువ వెంట ఉన్న డిస్ట్రిబ్యూటరీ కాలువల ద్వారా చెరువులను నింపుకుంటుండడంతో చెరువులు నిండుజలాలో కళకళలాడుతున్నాయి.

●●● ప్రాజెక్టుల సమాచారం ●●●



	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,069.40	90.31	27.738	26,375	50
నిజాంసాగర్	1,405.00	1,384.50	17.802	2.320	824	1,742

బంగారం ధరలు



బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ.	30,200
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ.	29,800
వెండి	10 గ్రాములకు	రూ.	425

సినిమా గైడ్ కామారెడ్డి



ప్రియా70 ఎంఎం	..	నేనే రాజు నేనే మంత్రి
ప్రియా 35 ఎంఎం	..	ఫిదా
శాంతి	..	లై
దర్శన్	..	జయ జానకి నాయక

కిరోసిన్ పోసుకొని మహిళ ఆత్మహత్య

నాగిరెడ్డిపేట: మండల కేంద్రంలోని గోపాల్‌పేట్‌కు చెందిన నాగంపల్లి సుమలత(28) ఆదివారం సాయంత్రం ఒంటిపై కిరోసిన్ పోసుకొని తన ఇంటి వద్ద ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికుల వివరాల ప్రకారం సుమలతకు భర్త గోపాల్ ఇద్దరు కుమారులు ఉన్నారు. భర్త వ్యవసాయ కూలీ పని చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నాడు. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం పరికిబండ గ్రామానికి చెందిన సుమలతకు 8 సంవత్సరాల క్రితం గోపాల్‌తో వివాహం జరిగింది. సుమలత ఆదివారం మధ్యాహ్నం ఇంట్లోనే ఒంటిపై కిరోసిన్ పోసుకోని ఆత్మహత్యకు పాల్పడడంతో చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. అప్పడికే సగం కాలిపోయిన సుమలతను పోలీసులు చికిత్స నిమిత్తం మెదక్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా ఎటువంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

ఆత్మహత్య చేసుకున్న సుమలత మృతదేహం →



ఐలాపూర్‌లో వ్యక్తి అదృశ్యం

లింగంపేట : మండంలోని ఐలాపూర్‌కు చెందిన వన్నెపల్లి సుభాష్(40) శనివారం ఉదయం నుంచి కనిపించడం లేదని అతడి భార్య సరస్వతి ఫిర్యాదు చేసినట్లు ఎస్సై సంపత్ కుమార్ తెలిపారు. సుభాష్ శనివారం ఉదయం ఇంట్లో నుంచి వెళ్లి తిరగిరాలేదని ఆచూకీ తెలిసిన వారు 9000167567 నెంబరుకు ఫోన్‌చేసి సమాచారం అందించాలని ఎస్సై సంపత్ కుమార్ తెలిపారు.



సుభాష్

'గణేష్ మండపాల వద్ద రాత్రి సమయంలో కాపలా ఉండాలి'

మాచారెడ్డి: గ్రామాల్లోని గణేష్ మండపాల వద్ద రాత్రి వేళల్లో కాపల ఉండాలని ఎస్సై నరేష్ అన్నారు. మండపాల నిర్వాహకులు కచ్చితంగా మండపాల వద్ద నిద్రించాలన్నారు. డిజేలు పెట్టరాదన్నారు. శాంతియూతంగా ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. మహిళల పట్ల ఆసభ్యకరంగా ప్రవర్తించరాదని, గ్రామాల్లో ఎవరైన కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందించాలన్నారు. గణేష్ మండపాల వద్ద కరెంట్ కోసం విద్యుత్ కనెక్షన్ అనుమతి పొందాలన్నారు. వరుస క్రమంలో శోభయాత్ర జరుపుకోవాలన్నారు.

పట్టణమంతా.. చెత్తమయమే!

• స్వైర విహారం చేస్తున్న పందులు • రోగాల పాలవుతున్న ప్రజలు • పట్టించుకోని బల్దియా అధికారులు



పట్టణంలోని గోల్లవాడలో పేరుకుపోయిన చెత్త ఇలా..

జర దేఖో..



ఆర్‌బీ నగర్‌లో స్వైర విహారం చేస్తున్న పందులు

కామారెడ్డి: పట్టణంలోని ప్రధాన చౌరస్తాల్లో చెత్త కుప్పలు దర్శనమిస్తున్నా.. అధికారులు మాత్రం చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. వర్షాలు పడుతుండడంతో చెత్త కుప్పలు పేరకపోవడంతో పందులు వచ్చి స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో దోమలు, ఈగలు వృద్ధి చెంది ఇళ్లలోకి వస్తున్నాయి. చెత్త మున్సిపాలిటీని తలపించేలా కాలనీల్లో చెత్త పేరుకుపోయింది. సానిటేషన్ అధికారులు మాత్రం ట్రాక్టర్లు లేవనే కుంటి సాకుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పట్టణంలోని పంచముఖి హనుమాన్ కాలనీ, బతుకమ్మ కుంటకాలనీ, గాంధీనగర్, సైలాన్ బాబా కాలనీ, స్నేహపురి కాలనీ, ఇందిరానగర్, రాజీవ్‌నగర్, వాంబేకాలనీ, అయ్యప్ప నగర్, ఆర్‌బీనగర్, ఎస్సీ కాలనీ, గోల్లవాడ, బడా కసాబ్ గల్లీ, భగత్ సింగ్ నగర్, వివేకానంద కాలనీలతో పాటు విద్యానగర్, ఎన్‌జీవోఎస్ కాలనీ, రుక్మిని కుంట, అశోక్ నగర్, కేటీఆర్ కాలనీ తదితర కాలనీల్లో చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. 15 రోజులైనా చెత్తను తీయడం లేదని కాలనీల వాసులు ఆందోళన చెందుతున్నారు. పందుల స్వైర విహారంతో దుర్వాసన ఇళ్లలోకి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి కాలనీల్లోని చెత్త కుప్పలను తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



ఇంటర్వ్యూ

శోభాయాత్రలకు ఏర్పాట్లు పూర్తి



శ్రీను, ఆర్డీవో, కామారెడ్డి

ఆంధ్రజ్యోతి : కామారెడ్డి పట్టణంలో వినాయకుల శోభాయాత్రకు ఏర్పాట్లు చేశారా?

ఆర్డీవో: కామారెడ్డిలో వినాయక ఉత్సవాలు భారీగా జరుగుతాయి. ఈ యేడు ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. ఇప్పడికే అధికారులతో సమావేశం నిర్వహించాం. శోభాయాత్రలకు ఏర్పాట్లు చేశాం.

ఆంధ్రజ్యోతి : పట్టణంలోని వార్డుల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఆర్డీవో: వార్డుల్లో సమస్యలపై మున్సిపల్ అధికారులకు ఆదేశిస్తా. రోడ్లకు మరమ్మతులు చేసేలా ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించాం.

ఆంధ్రజ్యోతి : రైతు సమగ్ర సర్వే ఎంత వరకు వచ్చింది?

ఆర్డీవో: కామారెడ్డి రెవెన్యూ డివిజన్ పరిధిలో ఇప్పటివరకు 85శాతం రైతు సమగ్ర సర్వే పూర్తయింది. మిగతా గ్రామాల్లో కొనసాగుతుంది. ఒక్కొక్క గ్రామంలో 2 రోజుల పాటు రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండి రైతుల ఇబ్బందులను తెలుసుకుంటున్నారు.

ఆంధ్రజ్యోతి : రేషన్ దుకాణాలలో సరిగ్గా సరుకులు ఇవ్వడం లేదు ఎందుకు ?

ఆర్డీవో: ప్రస్తుతం రేషన్ దుకాణాల్లో బియ్యం, కిరోసిన్ సరఫరా అవుతున్నాయి. వచ్చే నెలలో ప్రభుత్వం పేద మహిళలకు ఆహార భద్రత కలిగిన కుటుంబాలకు చీరలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

\- కామారెడ్డి

గణేష్ మండపాల వద్ద అన్నదానాలు

కామారెడ్డి రూరల్ : మండలంలోని దేవునిపల్లి గ్రామంలోని శివపార్వతీ యూత్‌క్లబ్, అడ్లూర్ గ్రామంలోని బాల గణేష్ వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు

మాచారెడ్డి: మండల కేంద్రంలోని చౌరస్తాలో శనివారం రాత్రి ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తనిఖీలో 2 కేసులు నమోదైనట్లు ఎస్సై తెలిపారు.

'ఒక్క టీకా.. రెండు ప్రయోజనాలు'



సరంపల్లిలో రుబెల్లా వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

కామారెడ్డి రూరల్ : ఒక్క టీకాతో రెండు ప్రయోజనాలున్నాయని, ప్రభుత్వం పిల్లలందరికీ ఉచితంగా అందజేస్తున్న రుబెల్లా వ్యాక్సిన్ టీకాను తప్పకుండా వేయించాలని సర్పంచ్ ముల్క రాజు కోరారు. ఆదివారం గ్రామంలోని పిల్లలకు తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుబెల్లా వ్యాక్సిన్‌తో తట్టు, పొంగు తదితర లాభాలున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంతో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన లక్ష్మీనర్సింహస్వామి ఆలయం

మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, హరతుల వంటి పూజలు నిర్వహించారు. వెండితో చేసిన కోరమీసం, కండ్లు, ముక్కు వంటివి సమర్పించారు. సంతాన లేనటువంటి మహిళలు ఆలయ ప్రాంగణంలోని హల్లుబండను పట్టి సంతాన నాగదేవతకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

రేపు భిక్కనూరుకు మంత్రులు, విప్ రాక

భిక్కనూరు: మండలకేంద్రంతో పాటుగా మండలంలోని బస్వాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి మంగళవారం పంచాయితీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వవిప్ గంప గోవర్ధన్ రానున్నట్లు టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ అమృతరెడ్డి, జడ్పీటీసీ నంద రమేష్ తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ మండలకేంద్రంలో నూతన గ్రామపంచాయతీ భవనం, బస్వాపూర్‌లో అదనపు తరగతి గదుల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు, విప్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యర్తలు, ప్రజాప్రతనిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహారెడ్డి నాయకులు మహేందర్‌రెడ్డి, భగవంత్‌రెడ్డి, సత్యానారాయణ, రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి'

భిక్కనూరు: మండలంలోని 44వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలంగాణ జాగృతి మండల ప్రతినిధులు ఆదివారం భిక్కనూరు సీఐ కోటేశ్వర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భగా జాగృతి మండల కన్వీనర్ శ్రీరాం వెంకటేష్ మాట్లాడుతూ ఇటీవల 44వ జాతీయ రహదారిపై అతివేగం, అజాగ్రత్తల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి పదుల సంఖ్యలో మరణించడమే కాకుండా చాలా మంది గాయపడ్డారని అన్నారు. ఈ మేరకు పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు జేపీ సాయి, సాయితేజ, చరణ్‌దీప్, తదితరులు పాల్గొన్నారు.



భిక్కనూరు సీఐకి వినతిపత్రం అందజేస్తున్న జాగృతి ప్రతినిధులు

ఆంధ్రజ్యోతి
5
ఎల్లారెడ్డి
కామారెడ్డి । సోమవారం 28 ఆగస్టు 2017
ఎల్లారెడ్డి । లింగంపేట్ । గాంధారి । నాగిరెడ్డిపేట

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

సదాశివనగర్ రూరల్: మండలంలోని తుక్కోజివాడికి చెందిన దారుఖన్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైనా రూ.37,500ల చెక్కును వైస్ ఎంపీపీ రూపేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన దారుఖన్యను ఆర్థికంగా ఆదుకునేందుకు ఈ చెక్కు పంపిణీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్‌రావు, బీరయ్య, సర్పంచ్‌లు సునంద నవీన్‌రావు, ఎర్రవాటి లింగారెడ్డి, నాయకులు శివకుమార్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

రూ. 3.20 కోట్ల పంట రుణాలు అందించాం



మంద సురేందర్‌రెడ్డి,
సింగిల్‌విండో కార్యదర్శి, తాడ్వాయి

ఆంధ్రజ్యోతి: తాడ్వాయిలో దుకాణ సముదాయ భవనం కోసం ఎన్ని లక్షలు వెచ్చిస్తున్నారు?

కార్యదర్శి: తాడ్వాయిలో సింగిల్ విండో భవనం ఆవరణలో రూ. 26.50 లక్షలతో దుకాణ సముదాయ భవనాన్ని నిర్మిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: సింగిల్ విండో పరిధిలో మొత్తం ఎంత మంది సభ్యులున్నారు, అందులో ఎంత మంది రుణాలు పొందారు?

కార్యదర్శి: సింగిల్ విండో పరిధిలో మొత్తం 28వందల మంది సభ్యులున్నారు. అందులో 1,155 మంది రైతులు పంట రుణాలు పొందారు.

ఆంధ్రజ్యోతి: సింగిల్ విండో పరిధిలో ఎన్ని పంట రుణాలు అందించారు?

కార్యదర్శి: సింగిల్ విండోలో రూ.3.20 కోట్ల పంట రుణాలు అందించాం.

ఆంధ్రజ్యోతి: ఎల్‌టీ రుణాలు ఎన్ని అందించారు? రికవరీ ఎలా ఉంది?

కార్యదర్శి: సింగిల్ విండో పరిధిలో మొత్తం రూ.3 కోట్ల ఎల్‌టీ రుణాలు అందివాం. రికవరీ అధ్వానంగా ఉంది. రికవరీ కోసం చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: రైతులకు సింగిల్ విండోలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయా?

కార్యదర్శి: రైతులకు సింగిల్ విండోలో ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. ఈ సంవత్సరం ఇప్పటివరకు రూ. 60లక్షల ఎరువులను రైతులకు విక్రయించాం.

- తాడ్వాయి

బురదమయంగా సామదుబ్బ తండా రోడ్డు

• తీవ్ర ఇబ్బందుల్లో గిరిజనులు • పట్టించుకోని అధికారులు



జర దేఖో..





అధ్వాన్నంగా ఉన్న సామదుబ్బ తండా రోడ్డు ఇలా..

తాడ్వాయి: మండలంలోని నందివాడ సామదుబ్బ తండా రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారింది. కొద్ది పాటి వర్షానికే రోడ్డు బురదమయంగా మారుతోంది. దీంతో గిరిజనులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గ్రామం నుంచి తండా మూడు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇటీవలే అధికారులు గ్రామం నుంచి 2 కి.మీల వరకు బీటీ రోడ్డును నిర్మించారు. మరో కిలోమీటరు బీటీ రోడ్డు నిర్మించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. తండా నుంచి ప్రతీ రోజు వివిధ అవసరాల కోసం నందివాడ గ్రామానికి తండా వాసులు వస్తుంటారు. తండాకు ఎలాంటి ప్రయాణ సౌకర్యాలు లేకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. రోడ్డు అధ్వానంగా ఉండడంతో తండాకు ఆటోలు, ఇతర ప్రయాణ వాహనాలు రావడం లేదు. తండా వాసులు కాలి నడకనే గ్రామానికి చేరుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఓ గర్భిణీ ఆసుపత్రికి వెళ్లడానికి రాత్రి సమయంలో తీవ్ర ఇక్కట్లు పడింది. ఆసుపత్రికి వెళ్లడానికై 108 వాహనానికి ఫోన్ చేసినా వాహనం తండా వరకు రాకపోవడంతో ఆ మహిళ తండా నుంచి కాలి నడకన నడిచి వెళ్లి 108 వాహనాన్ని చేరుకుంది. ఇటీవల సర్వే నిర్వహించిన అధికారులు తండా వరకు సర్వే చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు గ్రామం నుంచి తండా వరకు 3 కిలోమీటర్ల దూరం ఉన్నట్లు సర్వే నిర్వహిస్తే ఈ సమస్య వచ్చేది కాదన్నారు. గ్రామం నుంచి వయా పల్లెగడ్డతండా మీదుగా సామదుబ్బ తండా వరకు బీటీ రోడ్డు అయ్యేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిగిలిపోయిన రోడ్డును బీటీరోడ్డుగా మార్చాలని కోరుతున్నారు. మధ్యలో చిన్న ఒర్రె పారుతుండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. రోడ్డుపై కంకర లేకపోవడంతో కాలినడకన వెళ్లాలన్నా తమకు ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేడు టీడీపీ ఆధ్వర్యంలో నాగిరెడ్డిపేటలో రైతుల ధర్నా

నాగిరెడ్డిపేట: గత సంవత్సరం భారీ వర్షాల కారణంగా మంజీర ముంపు నీటితో నాగిరెడ్డిపేట మండలంలో ముంపునకు గురైన పంటలకు ఇప్పటివరకు ప్రభుత్వం నష్టపరిహారం మంజూరు చేయకపోవడం పట్ల నిరసిస్తూ సోమవారం టీడీపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ఎదుట రైతులతో ధర్నా చేపట్టనున్నట్లు టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఒడ్డెపల్లి సుభాష్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన నాగిరెడ్డిపేటలో విలేకరులతో మాట్లాడుతూ గత సెప్టెంబరు మాసంలో కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని 11 గ్రామాల్లో 1802మంది రైతులకు చెందిన 2,500ల ఎకరాల పంటలు ముంపునకు గురై లక్షల్లో నష్టం వాటిల్లిందన్నారు. పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం మంజూరు చేయాలని ఏడాది కాలంగా కోరుతున్నా ఇప్పటి వరకు టీఆర్ఎస్ ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని ఆయన ఆరోపించారు. రైతుల పక్షాన పోరాడడానికి తాము నడుం బిగించామని సోమవారం మండల రైతులతో పార్టీలకతీతంగా తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీలకతీతంగా నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు దనుంజయ, నాయకులు పర్వత్‌రావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఒడ్డెపల్లి సుభాష్‌రెడ్డి

కొనసాగుతున్న వినాయక పూజలు

ఎల్లారెడ్డి టౌన్: పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో కొలువుదీరిన వినాయక ప్రతిమలకు రెండో రోజు మండపాల నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సదాశివనగర్‌లో..

సదాశివనగర్ రూరల్: మండలంలో వినాయక పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించగా ఈతరం యూత్ ఆధ్వర్యంలో వినాయకుడికి మహా పూజలు నిర్వహించారు. వినాయక మండపాల వద్ద సాయంత్రం చిన్నారులు, మహిళలు పెద్ద ఎత్తున కోలాటలు, దాండియా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.

బ్రాహ్మణపల్లిలో యజ్ఞం

తాడ్వాయి: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఆదివారం గ్రామస్తులు కులాలకతీతంగా యజ్ఞం నిర్వహించారు. గ్రామంలోని రెడ్డి సంఘం ఆవరణలో యజ్ఞం కార్యక్రమాన్ని నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురవాలని, పంటలకు చీడపీడలు సోకవద్దని గ్రామాన్ని సుభిక్షంగా ఉంచాలని యజ్ఞం నిర్వహించారు.

సరస్వతీ విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ

గాంధారి: మండలంలోని నాగ్లూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆదివారం స్థానిక సర్పంచ్ సతీష్ సరస్వతీ విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ చేశారు. సరస్వతీ విగ్రహానికి పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ కవిత, సాయిలు విరాళం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాఠశాల ఆవరణలో సరస్వతీ విగ్రహాన్ని పెట్టిస్తున్నందుకు పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు.

'సీపీఎస్ రద్దు ఉద్యమానికి ఐకేపీ, సెర్ప్ మద్దతు'

కామారెడ్డి రూరల్ : తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న ఉద్యమానికి తెలంగాణ ఐకేపీ, సెర్ప్ ఉద్యోగుల సంఘం మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆదివారం జిల్లా అధ్యక్షుడు బానాల రాజారెడ్డి, కార్యదర్శి సురేష్‌కుమార్, ఉపాధ్యక్షుడు విలాస్‌రావు, జాయింట్ సెక్రెటరీ మోయిజ్, కోశాధికారి రాంనారాయణగౌడ్, శ్రీనివాస్‌లు విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల విశ్రాంత ఉద్యోగులకు పింఛన్ వర్తించదన్నారు. 2004 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ విధానానికి వ్యతిరేకంగా 30న, 1న టీఎన్జీవోస్‌తో పాటు ఉద్యోగ జేఏసీ చేపట్టే నిరసన కార్యక్రమాలకు తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా కాంట్రాక్టు విధానం రద్దు చేయాలని, ప్రస్తుత కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు రాష్ట్ర, జాతీయస్థాయిలో చట్టం చేసి రెగ్యులరైజేషన్‌కు అడ్డంకులు తలెత్తకుండా చూడాలని, కాంట్రాక్టు ఉద్యోగులకు జనరల్ పింఛన్ విధానం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

బీజేపీలో చేరిన ఎల్లారెడ్డిపల్లి యువకులు

రాజంపేట: మండల పరిధిలోని ఎల్లారెడ్డి గ్రామంలో ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇట్టం సిద్దరాములు ఆధ్వర్యంలో వందమంది స్థానిక యువకులు బీజేపీలో చేరారు. యువకులకు కండువ వేసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పార్టీలోకి ఆహ్వానించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచే పార్టీని బలోపేతం చేయాలనే ఉద్దేశంతో కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ సతీష్‌కుమార్, మండల ఉపాధ్యక్షుడు అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేసిన జీపీ సిబ్బంది

లింగంపేట : మండలంలోని భవానీపేట-ముంబాజీపేట రోడ్డు మధ్యలో కల్వర్టు కూలి ప్రమాదకరంగా మారడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు. దీంతో ముంబాజీపేట సర్పంచ్ గుర్రం కిష్టయ్య, కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ఈజీఎస్ క్షేత్రసహాయకుడు సాయాగౌడ్, వార్డు సభ్యులు దశరథ్, సిద్ధులతో పాటు గ్రామస్థులు కల్వర్టును పూడ్చి రోడ్డుపై మట్టి వేశారు.



భవనీపేట నుంచి ముంబాజీపేటకు వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం



లక్ష్మణ్ ఎ/సి - వరంగల్	జయశ్రీ - నర్సంపేట్	వెంకటేశ్వర- జోగిపేట్
నర్తకి ఎ/సి - ఖమ్మం	సుజన ఎ/సి - చిట్యాల	సాయిరాం - రామయంపేట్
కళాంజలి - ఇల్లందు	శ్రీనివాస - పెద్దపల్లి	శ్రీనివాస - హుజూర్‌నగర్
మమత - కరీంనగర్	అంజిరెడ్డి - చౌటుప్పల్	వెంకట్రామ - నేరేడుచర్ల
బాలాజీ - మహబూబ్‌నగర్	లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి	శ్రీనివాస - కద్తాల్
వెంకటేశ్వర - కోదాడ	లక్ష్మి ఎ/సి - కోరుట్ల	కమల ఎ/సి - భైంసా
SVC దేవి - జనగాం	అచ్చిరెడ్డి - హాలియా	బాలాజీ ఎ/సి - చేర్యాల



సుదర్శన 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15	TIVOLI 11.00,10.00PM	ASIAN - అత్తాపూర్ 1.30PM
PVR - మాదాపూర్ 1.00,7.25	Cine Planet - కొంపల్లి 1.50,7.40PM	ASIAN - కాప్రా 1.40,7.30
PVR - బంజారాహిల్స్ 4.00PM	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM	ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM	ASIAN - ఉప్పల్ 1.45,7.45	MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30	ఇసిఐఎల్ - 2.15,9.15	Cinetown - మియాపూర్ 2.30PM
Cinemas Ameerpet ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM	INOX - బంజారహిల్స్ 2.25,7.25	ASIAN - హన్మకొండ - 4.50PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM	INOX ఎంపి - కాచిగూడ 4.20PM	GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM	ASIAN - కూకట్‌పల్లి 7.30PM	ఎస్2 సినిమాస్ - 2.05,7.35
Cinépolis - అత్తాపూర్ 7.35PM		

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15	జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్ | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి


రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

RAGHUVARAN IS BACK
నేడే చూడండి




సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర 35 ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15
కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00
సంతోష్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
SVC **మహాలక్ష్మి** - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00PM
సెన్సేషన్ ఇస్నోమ్నియ ఎ/సి - ఖైరతాబాద్ 2.15 PM
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 6.00,9.00

Cinepride మూసాపేట్ 11.00,2.30,9.30	Cinemas Shameerpet ఎ/సి - శామీర్‌పేట్ 11.00,7.20
ASIAN ఉప్పల్ 10.30,7.30,10.30	Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 12.00,5.00
ASIAN కూకట్‌పల్లి 10.00,7.40PM	Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,5.05PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.30,7.40	Cinépolis అత్తాపూర్ 11.00,5.05PM
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 7.35PM	TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 2.00PM
ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM	Cine Planet కొంపల్లి 10.30,7.30,10.40
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 2.30 PM	ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15	Swapna కాటేదాన్11.00,2.00,6.00,9.00
PVR ఎ/సి - మాదాపూర్ 11.00,7.45	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM
PVR ఎ/సి - బంజారాహిల్స్ 1.00,11.00	Cinetown ఎ/సి - మియాపూర్ 2.30,6.00
PVR ఎ/సి - పంజాగుట్ట 12.00,7.45PM	MULTIPLEX ఎ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30
PVR కూకట్‌పల్లి 10.45,3.50,10.40	ASIAN హన్మకొండ 10.25,7.40PM
INOX బంజారాహిల్స్ 11.00,7.40PM	GEETHA ASIAN నిజామాబాద్ 1030,7.35,10.40
INOX ఎ/సి - కాచిగూడ 11.20,7.15PM	SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
Cinemas Ameerpet ఎ/సి - అమీర్‌పేట్11.00,7.30	ఎస్2 సినిమాస్ - వరంగల్

తిరుమల - కరీంనగర్	సాగర్ డీలక్స్ - మెదక్	సాయిరాం - పోచంపల్లి
ప్రతిమ - కరీంనగర్	సంతోష్ - రామాయంపేట	వెంకటలక్ష్మి ఎ/సి - చర్ల
దుర్గ ఎ/సి - జగిత్యాల	అశోక ఎ/సి - కల్వకుర్తి	వెంకటేశ్వర - తిరుమలగిరి
శ్రీనివాస - గోదావరిఖని	అలంకార్ - సూర్యాపేట్	వెంకటేశ్వర - మర్రిపెడ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం	వెంకట్రామ - వరంగల్	GLOBAL CINEMAS
పరమేశ్వరి - కొత్తగూడెం	సాంబవి ఎ/సి - కాజీపేట్	
వేణుగోపాల్ - పాల్వంచ	సంతోష్ - రామాయంపేట్	

సెప్టెంబర్ 1న
బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	Cinetown సినీటౌన్ - మియాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ	ASIAN షా షహెన్‌షా - చింతల్
AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	

మరియు మీ అభిమాన థియేటర్లలో **INDRA FILMS RELEASE**

కన్నడ కంఠీరవ డా॥ రాజ్‌కుమార్ మేనల్లుడు నటించిన భారీ చిత్రం

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	Cinetown సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	ASIAN షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
Cinemas ఎ/సి - అమీర్‌పేట్	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్	SVC ప్రతీమ - కరీంనగర్
Cinemas ఎ/సి - శామీర్‌పేట్	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 ఎ/సి - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో శ్రీ రాజేశ్వరి ఫిలిమ్స్ - 9030161717, 9912233279

గోదావరిలో పెరిగిన నీటిమట్టం



కందకుర్తి వద్ద నిండుగా ప్రవహిస్తున్న గోదావరి

రెంజల్: మండలంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. శనివారం రాత్రి పలుచోట్ల భారీ వర్షం కురియడంతో కందకుర్తి త్రివేణి సంగమం వద్ద గోదావరి నిండుగా ప్రవహిస్తుంది. వాగులు, వంకలు నీటితో పరవళ్లు తొక్కుతూ గోదావరిలో కలుస్తున్నాయి. తాడ్‌బిలోలిలో చాకలి సాయమ్మకు చెందిన పెంకుటిల్లు వర్షం ధాటికి కూలిపోయింది. రెంజల్‌లో మొండివాగు రోడ్డుపై నుంచి నీరు ప్రవహించడంతో ఎడపల్లి, రెంజల్‌కు రాకపోకలకు నిలిచిపోయాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా రెండురోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

రేపు డొంకేశ్వర్‌లో పల్లెనిద్ర

• హాజరుకానున్న ఎంపీ కల్వకుంట్ల కవిత




డొంకేశ్వర్‌లో సభాస్థలిని పరిశీలిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

నంది పేట: మండలంలోని డొంకేశ్వర్ గ్రామంలో మంగళవారం పల్లెనిద్ర కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి హాజరుకానున్నారు. ఇందులో భాగంగా ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు సభాస్థలిని పరిశీలించారు. పల్లెనిద్రలో భాగంగా ఆర్‌వీఎం కింద పది లక్షల రూపాయలతో నిర్మించిన పాఠశాల భవనం, పదహారు లక్షల రూపాయలతో నిర్మించిన ఓహెచ్ఎస్ఆర్ ప్రారంభం, అలాగే మిషన్ భగీరథ కింద మంజూరైన ఓహెచ్ఎస్ఆర్, రూ.22.50లక్షలతో నిర్మించనున్న ఎల్లమ్మ ఆలయం, సెంటర్ లైటింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. సభాస్థలిని పరిశీలించినవారిలో మండల పార్టీ అధ్యక్షుడు నక్కల భూమేష్, సర్పంచ్ హరిదాస్, లిఫ్ట్ చైర్మెన్ బాపూరావు, సొసైటీ డైరెక్టర్ బార్ల పెద్దసాయరెడ్డి, నాయకులు మనోజ్‌రావు, లోక లక్ష్మణ్, గోక శ్రీనివాస్‌రెడ్డి, బార్ల నాగిరెడ్డి, భరత్ రాజ్, వీడీసీ సభ్యులు ఉన్నారు.

ఇం'ధనం' బాదుడు

• నెలన్నరలో పెట్రోల్‌పై ఐదు రూపాయల పెంపు • డీజిల్‌పై నాలుగు రూపాయలు..
• గప్‌చుప్‌గా పెట్రో వడ్డన • రోజువారీ హెచ్చుతగ్గులతో అంతుచిక్కని పరిస్థితులు



బోధన్: ఇంధనం బాదుడు గుర్తు తెలియకుండానే కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరల ఆధారంగా డీజిల్, పెట్రోల్ ధరలు రోజువారీ హెచ్చుతగ్గులుండే పరిస్థితులతో ఇంధనం బాదుడు మరింత అధికమైంది. గత నెలన్నర వ్యవధిలో నొప్పితెలీకుండానే ఇంధనం ధరలు పెరుగుతూ వస్తున్నాయి. గతంలో పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూపాయి, రెండు రూపాయలు పెరిగితే ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు రోడ్డెక్కేవి. నిత్యం ఆందోళనలు కొనసాగేవి. కానీ నేడు రోజూ పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతూనే ఉన్నాయి. అయితే ఈ పెంపు రూపాయల్లో కాకుండా పైసల్లో ఉండటంతో పెంపు భారం తెలియకుండానే బాదుడు మాత్రం కొనసాగుతోంది. రోజురోజుకూ ఐదు నుంచి పది పైసలు పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతూ వస్తుంది. ఈ క్రమంలో నెలన్నర వ్యవధిలో పెట్రోల్‌పై లీటరుకు ఐదు రూపాయల ధర పెరిగింది. డీజిల్‌పై లీటరుకు నాలుగు రూపాయలు వడ్డన సాగింది. అంటే నొప్పి భారం తెలియకుండానే ఇంధనం బాదుడు ఎంచక్కా కొనసాగుతోంది. ఈ పరిణామాలు పేద, మధ్య తరగతి వర్గాలను ఊపిరి ఆడకుండా చేస్తున్నాయి. ప్రస్తుతం మార్కెట్లో పెట్రోల్ ధర లీటరుకు 74 రూపాయల 24 పైసలు కాగా, డీజిల్ ధర 63 రూపాయలు. నెలన్నర కిందట పెట్రోల్ ధర 69 రూపాయలు కాగా, డీజిల్ ధర 59 రూపాయలు లీటరుకు ఉండేది. ఇంధనం బాదుడు గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్న తీరు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అంతర్జాతీయ మార్కెట్‌తో ధరలు ముడిపడివున్నాయంటూ రోజువారీ డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగిపోతుండటం పేద, మధ్య తరగతి వర్గాలకు మోయలేని భారంగా మారుతుంది. గప్‌చుప్‌గా కొనసాగుతున్న ఈ పెట్రో వడ్డన ఎవరికీ అంతుచిక్కడం లేదు. ముమ్మందు ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు వాపోతున్నాయి. గతంలో ఒకేసారి ధర పెరిగితే ఆందోళనలు దేశవ్యాప్తంగా కొనసాగేవి. ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు రోడ్డెక్కి ప్రభుత్వాల తీరును ఎండగట్టేవి. పెట్రోల్, డీజిల్ ధరల పెంపునకు ప్రభుత్వాలే కారణమంటూ నిలదీసేవి. కానీ నేడు ధరలు రోజువారీ పెరుగుతుండటం సామాన్య ప్రజలు నిశితంగా గమనిస్తేనే గానీ అంతుచిక్కడం లేదు. రోజువారీ పైసల పెంపు కావడంతో ఒకేసారి పెంచినట్టు భారం కనిపించడం లేదు. ఇంధన ధరల వడ్డన ప్రజలపై తీవ్ర ప్రభావాన్నే చూపుతుంది. ఒక్క మన జిల్లాలోనే ఈ ధరల పెంపు కోట్లాది రూపాయల భారాన్ని ప్రజలపై మోపుతుంది.

• గప్‌చుప్‌గా పెంపు

అంతర్జాతీయ మార్కెట్ ఆధారంగా రోజువారీ పెట్రోల్, డీజిల్ ధరలు హెచ్చుతగ్గులుంటాయని ప్రభుత్వాలు చెబుతూ పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గడం ఖాయమని సంకేతాలు పంపాయి. రెండు నెలల కిందట ఒకేసారి డీజిల్, పెట్రోల్‌పై ఐదైదు రూపాయల వరకు తగ్గింపు చూపాయి. ధరలు ఒకేసారి తగ్గడంతో ప్రజలు సంతోషపడ్డారు. కానీ ఈ సంతోషం వారికి మూన్నాళ్ల ముచ్చగానే మారింది. ఒకేసారి ధరలు తగ్గించి, అంతర్జాతీయ మార్కెట్ హెచ్చు తగ్గులపై భ్రమలను తొలగించి, ప్రజల కళ్లకు గంతలు కట్టారు. ఆ తర్వాత రోజువారీ పెట్రో భారం మోపుతూ వచ్చారు. పెట్రోల్, డీజిల్‌పై నెలన్నర వ్యవధిలో నాలుగైదు రూపాయల వరకు పెంపుదల చేశారు. అయితే ఈ పెంపుదల ఒకేసారి కాకుండా రోజువారీ పైసల రూపంలో కావడంతో ప్రజలకు తెలియకుండానే గప్‌చుప్‌గా పెట్రో వడ్డన సాగిపోతూ వచ్చింది. ఒకేసారి ధర తగ్గిందన్న భ్రమలోనే ప్రజలున్నారు కానీ, రోజువారీ పైసల రూపంలో పెరుగుతున్న ఇంధన వడ్డింపును ప్రజలు గమనించలేకపోతున్నారు. చిట్టచివరకు గతంలో తగ్గించిన ధరకన్నా పెట్రోల్, డీజిల్ ధరలు ప్రస్తుతం పెరిగిపోయాయి.

• ముమ్మందు మరింత వడ్డన..

పెట్రో బాదుడు ముమ్మందు మరింత పెరిగే అవకాశాలున్నాయని మార్కెట్ వర్గాలు వాపోతున్నాయి. నెలన్నర వ్యవధిలో రోజుకు ఐదు పైసల నుంచి పది పైసలు పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతూ వస్తూనే ఉన్నాయి. పైసల రూపంలో పెంపు కావడంతో, పెంచిన భారం ఒకేసారి పడక ప్రజల నుంచి సైతం తిరుగుబాటు రావడం లేదు. ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలకు సైతం పెంపు బాదుడు అర్థం కావడం లేదు. రోజువారీ పెట్రోల్, డీజిల్ ధరలు హెచ్చుతగ్గుల వ్యవహారం సామాన్య ప్రజల పాలిట గుదిబండగానే మారుతోంది. ఇదే పరిస్థితులు ముమ్మందు కూడా కొనసాగితే పెట్రోల్ ధర 80 రూపాయలు లీటరుకు దాటే అవకాశముంది. డీజిల్ ధర లీటరుకు 70 రూపాయలకు చేరుకోనుంది.

రైతులకు ఊరట

• కొత్త ధరలతో ఎరువులు • జీఎస్టీతో తగ్గిన భారం
• నూతన ఎమ్మార్పీతో విక్రయం
• ఆనందం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

నంది పేట: వస్తు సేవల పన్ను (జీఎస్టీ) ప్రభావంతో ఎరువుల ధరలు కొంతమేరకు తగ్గాయి. దీంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎరువులపై ఐదు శాతం వ్యాట్, ఒక శాతం ఎక్సైజ్ డ్యూటీ, మొత్తం ఆరు శాతం పన్ను చెల్లించాల్సి వచ్చేది. మొదటగా జీఎస్టీ ఆమలులోకి రాకముందు ఎరువులపై 12 శాతం పన్నును నిర్ణయించారు. ఈ నేపథ్యంలో అన్నదాతలు ఆందోళన బాట పట్టారు. దీనికి స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. అనేక పరిణామాల మధ్య జీఎస్టీ మండలి దానిని ఐదు శాతానికి పరిమితం చేసింది. దీంతో గతంలో ఎరువుల ధరలతో పోల్చుకుంటే ఒక శాతం తగ్గింది. వాస్తవానికి నిన్న, మొన్నటి వరకు పాత స్టాకునే అటు వ్యాపారులు, ఇటు పీఏసీఎస్ సిబ్బంది విక్రయించారు. ఇటీవల నూతన ఎమ్మార్పీ ధరలతో ఎరువులను కొన్ని కంపెనీలు సరఫరా చేశాయి. ఫలితంగా ఒక్కో బస్తాపై మూడు నుంచి పన్నెండు రూపాయల వరకు ధర తగ్గింది.



నందిపేటలో డీలర్ల వద్ద ఉన్న యూరియా స్టాకు

మొత్తమ్మీద జీఎస్టీ ప్రభావంతో వరితోపాటు వివిధ పంటలు సాగు చేసే రైతులకు ఒక శాతం ఊరట లభించింది.

ప్రస్తుత ఎరువుల ధరల వివరాలు ఇలా..

ఎరువు	పాతధర	కొత్తధర	వ్యత్యాసం	ఎరువు	పాతధర	కొత్తధర	వ్యత్యాసం
యూరియా	298	295	3	డీఏపీ	1,127	1,081	45
28-28-0	1,134	1,122	12	14-35-14	1,137	1,122	15
ఎంవోపీ	577	575	2	పాస్పేట్	361	358	3
20.20.0.13	882	873	9	12:32:16	1,091	1,061	30

1.13లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం

జిల్లాలో 2.60లక్షల మంది రైతులున్నారు. వీరు సుమారు 4.43లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగుచేస్తున్నారు. ఇందుకోసం యూరియా, కాంప్లెక్స్, పొటాష్, సింగిల్ సూపర్ పాస్ఫేట్ మొత్తమ్మీద 1.13లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగిస్తారని అంచనా.

ధరలు తగ్గించి విక్రయాలు

జీఎస్టీ ప్రభావంతో ఎరువుల ధరలు కొంత మేర తగ్గినా ప్రస్తుత కంపెనీలు ఎమ్మార్పీ కంటే తక్కువ ధరలకే డీలర్లకు సరఫరా చేస్తున్నారు. గత మూడేళ్లతో పోల్చుకుంటే వర్షాభావంతో చాలా మండలాల్లో సాగు విస్తీర్ణం తగ్గింది. అయితే కంపెనీలు మాత్రం ఎప్పటికప్పుడు విస్తీర్ణానికి తగ్గట్టుగా ఎరువులను ఉత్పత్తి చేస్తున్నాయి. దీంతో భారీగా నిల్వలు పెరిగిపోయాయి. ఇటీవలి వరకు పాత స్టాకునే విక్రయించారు.



ఎరువుల ధరలు మరింత తగ్గించాలి..

రైతులు ఉపయోగించే ఎరువుల ధరలను ప్రభుత్వం మరింత తగ్గించాలి. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటుకు అనుగుణంగా వీటి ధరలు తగ్గాలి. ఎరువులు ఎక్కువ ధరకు కొనుగోలు చేసి పంటలు పండించినా రైతుకు గిట్టుబాటు కావడం లేదు. వరి ధాన్యం బస్తా విలువ ఎంత ఉందో ఎరువు 50 కిలోల బస్తా ధర అంతే ఉండడంతో తీవ్రంగా నష్టపోతున్నాం.

- తాటికాయల సుభాష్, నంది పేట

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.

ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!





'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోష పడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.

- ❖ ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.
- ❖ కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.
- ❖ బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?
మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.
లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?




పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.


బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : వదన
జంతర్‌మంతర్ :
1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతి

జంతర్‌మంతర్

1. మెకువల ▸ ....
2. వియోనిగం ▸ ....
3. ఖాతంసుప్ర ▸ ....
4. చాపంయతి ▸ ....

చుక్కలు కలపండి




నిజామాబాద్ నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడు


సుభాష్ గణేష్ మండలి, సుభాష్‌నగర్ (14ఫీట్లు.. రూ.30వేలు)


విఘ్నేష్ గణేష్ మండలి (13 ఫీట్లు, రూ. 38వేలు)


విన్నూ గణేష్ మండలి (13 ఫీట్లు, రూ.16వేలు)


శ్రీగాంధీ గణేష్ మండలి (18 ఫీట్లు, రూ. 57వేలు)


శ్రీలక్ష్మీ గణేష్ మండలి (12 ఫీట్లు, రూ. 15వేలు)


శ్రీ గణేష్ మండలి, అంబేద్కర్ కాలనీ (22 ఫీట్లు, రూ. 1లక్షా 30వేలు)


రైల్వే గణేష్ మండలి (22 ఫీట్లు, రూ. 1లక్షా25వేలు)


సబ్‌కా గణేష్ మండలి (16 ఫీట్లు, రూ. 70వేలు)


హిందూ గణేష్ మండలి (14ఫీట్లు, రూ. 70వేలు)

లంబోదరయా..

నిజామాబాద్‌లో వైవిధ్య రూపాల్లో కొలువైన గణపయ్య

నిజామాబాద్ జిల్లాలో విఘ్నేశ్వరుడు వైవిధ్య రూపాల్లో కొలువయ్యాడు. జిల్లా కేంద్రంలోని వివిధ గణేష్ మండళ్ల ఆధ్వర్యంలో గణనాథుడిని విశేషంగా అలంకరించారు. మండళ్లల్లో వినూత్న రీతిలో డెకరేషన్స్ చేయడంతో పలువురిని ఆకట్టుకున్నాయి. అలాగే ప్రజలు భక్తి శ్రద్ధలతో గణపతికి పూజలు నిర్వహిస్తున్నారు. మండళ్లు ఆధ్యాత్మిక శోభతోపాటు, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా మారాయి. నగర వీధులన్నీ రంగురంగుల విద్యుత్ దీపాలంకరణతో.. పాటలతో హోరెత్తున్నాయి.

-ఫొటోలు : ఫొటోగ్రాఫర్, నిజామాబాద్


సిద్ధివినాయక గణేష్ మండలి (5ఫీట్లు, రూ. 10వేలు)


అప్పా గణేష్ మండలి (16ఫీట్లు, రూ. 50వేలు)


పార్వతీ పుత్ర గణేష్ మండలి, సుభాష్‌నగర్, (13ఫీట్లు, రూ.40 వేలు)

స్నేహా గణేష్ మండలి (21 ఫీట్లు, రూ.1లక్ష)



శ్రీ నవచైతన్య గణేష్ మండలి (12 ఫీట్లు, రూ. 17వేలు)


బద్రినాథ్ గణేష్ మండలి (12 ఫీట్లు, రూ. 20వేలు)

"ఆనందోబ్రహ్మ" హిట్ తరువాత వస్తున్న మరో "హర్రర్ కామెడీ థ్రిల్లర్"

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ మల్టీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్
విజయలక్ష్మి మల్టీప్లెక్స్ ఎ/సి - ఎల్.బి.నగర్
మీరజ్ శాలిని శివాని ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
PVR ఫోరం మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR సెంట్రల్ మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - మాదాపూర్
బిగ్‌సినిమాస్ మల్టీప్లెక్స్ ఎ/సి - అమీర్‌పేట్
INOX జి.వి.కె. మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - బంజారాహిల్స్

మరియు మీ అభిమాన థియేటర్లలో | CONTACT: 9154578901

సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	సినీటౌన్ ఎ/సి - మియాపూర్
లియోనియో - శామీర్‌పేట్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	ఎస్2 సినిమాస్ - వరంగల్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	మరియు మీ అభిమాన థియేటర్లలో

ప్రేమికుడే సైనికుడయితే జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 3వ వారం



సంధ్య 35 -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.15PM
సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PVR FORUM MALL - 2.00PM	ASIAN CINE SQUARE - 10.40, 1.40,7.25PM	11.15,6.15
INOX ఎ/సి - 1.35, 4.25,10.15PM	Cine Planet - 1.20	ASIAN - 10.40, 4.30,10.25PM
ASIAN GPR MULTIPLEX - 4.40PM	BVK MULTIPLEX - 10.15PM	SVC - 4.30,10.25
ASIAN - 1.40,7.30	GEETHA ASIAN ఎ/సి - 1.40, 4.30,7.40PM	S2 - 12.10, 3.15,6.25,9.40
ASIAN RADHIKA - 7.40PM		

శ్రీరాములు - మూసాపేట 2.30,6.30,9.30
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
లక్ష్మి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
S2 సినిమా - వరంగల్
అశోక - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
SVC కృష్ణ K.M - జనగాం
అరవింద్ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
అశ్విని కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ ఎ/సి - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రచలం
శ్రీనివాస ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
లలిత ఎ/సి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వరావుపేట

కరీంనగర్
శివ ఎ/సి - కరీంనగర్
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ - జమ్మికుంట

శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
పరమేశ్వరా - షాద్‌నగర్
శ్రీరామా ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ్ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లపూర్
శివసాయి ఎ/సి - ఐజా

నల్గొండ
నటరాజ్ ఎ/సి- నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
శకుంతల ఎ/సి - కోదాడ
ఓంకార్ - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్

వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
వెంకటేశ్వర - కాగజ్‌నగర్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట
అనురాగ్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్

రంగారెడ్డి
చంద్ర ఎ/సి - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ల
సినీమ్యాక్స్ - వికారాబాద్

రాయచూర్
చంద్రహాస్ - గంగావతి

విజయవంతమైన 3వ వారం



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 2.40,9.00	Cinépolis కూకట్‌పల్లి - 7.40PM
ASIAN GPR MULTIPLEX - కూకట్‌పల్లి 1.40,10.25	Cinépolis మల్కాజ్‌గిరి - 4.30PM
ASIAN అత్తాపూర్ 1.15,10.20	Cinépolis అత్తాపూర్ - 4.30PM
ASIAN RADHIKA రాధికా - కాప్రా 1.40PM	TIVOLI - 1.20,7.00,10.15
ASIAN CINE SQUARE - ఉప్పల్ 10.50,4.40,7.25	Cine Planet కోంపల్లి 1.10,7.25PM
PRASADS మల్టీప్లెక్స్ - 2.40,7.15	దిల్‌సుఖ్‌నగర్ ఎ/సి - 5.00PM
PVR మాదాపూర్ - 10.40PM	ఇసిఐఎల్ రోడ్స్ 2.15,9.15
PVR పంజాగుట్ట - 4.00PM	BVK MULTIPLEX ఎల్.బినగర్ - 4.15PM
PVR కూకట్‌పల్లి - 10.00,7.30PM	ASIAN హన్మకొండ 7.40, 10.40
INOX బంజారాహిల్స్ - 7.05PM	GEETHA ASIAN - నిజామాబాద్ 4.35PM
INOX కాచిగూడ - 2.05PM	S2 - వరంగల్ 12.10,3.35,6.45PM
Cinemax అమీర్‌పేట్ - 1.40PM	SVC ప్రతిమ - కరీంనగర్ 10.40PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

బాన్సువాడ టౌన్: ప్రభుత్వం ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని తపస్ బాన్సువాడ మండల అధ్యక్షుడు బాల్‌రాజ్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశాడు. ఈ విధానం వల్ల ఉద్యోగులు చాలా నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్‌కు వ్యతిరేఖంగా సెప్టెంబర్ 1న సామూహిక సెలవును పెట్టడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

ఇంటర్వ్యూ

రైతు భూ సమగ్ర సర్వే 92 శాతం పూర్తి చేశాం



నరేంద్ర, ఏవో, నసురుల్లాబాద్

ఆంధ్రజ్యోతి: నసురుల్లాబాద్ మండల పరిదిలో ఎన్ని ఎకరాల సాగు భూమి ఉంది? ఎంతమేర పంటలు సాగు చేస్తున్నారు ?

ఏవో: 15,632 ఎకరాల సాగుభూమి ఉంది. ఇందులో 8094ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఏ పంటలు ఎంతమేర విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు ?

ఏవో: 7416 ఎకరాలలో వరి, 385 ఎకరాల్లో మొక్కజోన్న, 293 ఎకరాల్లో సోయాబిన్ పంటలు సాగవుతున్నాయి.

ఆంధ్రజ్యోతి: వ్యవసాయశాఖ ద్వారా రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్‌లు, హార్వేస్టర్‌లు అందజేస్తున్నారా?

ఏవో: ప్రస్తుతం రైతుల నుంచి ట్రాక్టర్‌లు, హార్వేస్టర్‌ల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: రైతు సమగ్ర సర్వే పూర్తి చేశారా?

ఏవో: 92శాతం సర్వే పూర్తయింది. మండలంలో 6342 రైతులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి: రైతులకు మీరిచ్చే సలహాలు ఏమిటి ?

ఏవో: వర్షాలు కురుస్తున్నాయి. ఇంకా కురిసే అవకాశాలున్నాయి. ఈ మేరకు రైతులు అప్రమత్తంగా ఉండాలి.

లెన్స్ స్టోరీ

హాస్టల్‌కు ప్రహరీ నిర్మించండి!



హాస్టల్‌లో నిలిచిన వర్షపు నీరు

బీర్కూర్ మండలకేంద్రంలోని బీసీ హాస్టల్ లోతట్టు ప్రాంతంలో ఉండడంతో ఇటీవల కురిసిన వర్షానికి హాస్టల్ ఆవరణలో భారీగా నీరు చేరింది. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు ఎవరు కూడా ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి హాస్టల్ చుట్టు ప్రహరీ నిర్మించాలనీ విద్యార్థులు కోరుతున్నారు. (-బీర్కూర్)

నసురుల్లాబాద్ బస్టాండులో సమస్యల తిష్ఠ

● మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక ప్రయాణికుల ఇక్కట్లు ● కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్

బీర్కూర్: పరిపాలన సౌలభ్యంకోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త మండలాలు, డివిజన్‌లు, జిల్లాలు ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా నసురుల్లాబాదు మండలం పది గ్రామపంచాయతీలతో కొత్తగా ఏర్పటైంది. ఇంతవరకు బాగానే ఉన్నా నసురుల్లాబాదు మండల కేంద్రంలోని బస్టాండు పరిస్థితి మాత్రం మరీ దారుణంగా ఉంది. బస్టాండులో పలు సమస్యలు తిష్ఠ వేశాయి. చుట్టు పక్కల గ్రామాలకు కేంద్రబిందువుగా ఈ బస్టాండు ఉంది. వివిధ గ్రామాల నుంచి ఎంతో మంది నసురుల్లాబాదు గ్రామానికి చేరుకుని ఇక్కడి నుంచే దూరప్రాంతాలకు ప్రయాణం అవుతుంటారు. అయితే బస్టాండులో మాత్రం కనీస సౌకర్యాలు లేక ప్రయాణికులు తీవ్రఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. బస్టాండు నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు మరుగుదొడ్లు కానీ, మూత్రశాలలు కానీ నిర్మించకపోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. దీంతో ఆరుబయటే మల మూత్ర విసర్జనలు చేస్తున్నారు. ప్రభుత్వం ఒకవైపు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపడుతుంది. ఇదిలా ఉండగా ఆర్టీసీ అధికారులు మాత్రం బస్టాండులో మూత్రశాలలు, మరుగుదొడ్డ నిర్మించకపోవడం వారి నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా నిలుస్తుంది. పురుషులు ఎలాగోలా మలమూత్రవిసర్జనలు బహిరంగ ప్రదేశాలకు వెళ్తున్నా, మహిళలకు మాత్రం తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. వారి పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. మహిళల ఇబ్బందులను ఆర్టీసీ అధికారులు గుర్తించకపోవడం విమర్శలకు తావిస్తుంది. ప్రయాణికుల కోసం తాము ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నామని ఒకవైపు ఆర్టీసీ అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అలాంటి సౌకర్యాలు ఏమి కల్పించడం లేదన్నది వాస్తవికం. ఇప్పటికైనా సంబంధిత ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి నసురుల్లాబాదు బస్టాండు పరిధిలో ప్రయాణికుల సౌకర్యార్థం తాగునీటిని, మూత్రశాలలు, మరుగుదొడ్లను నిర్మించాలని మండల ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.



నసురుల్లాబాద్ బస్టాండు ఇదే

కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల రిలే నిరాహార దీక్ష

బాన్సువాడటౌన్: బాన్సువాడ-నిజామాబాద్ రూట్‌లో సింగిల్ క్రూ ఓటి డ్యూటీలుగా మార్చిన ఎక్స్‌ప్రెస్ సర్వీసులను యథావిధిగా స్పెషల్ ఆఫ్ సర్వీసులుగా నడపాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. దీక్షలో భాగంగా ఆదివారం ఆర్టీసీ డిపో ముందు ఏర్పాటు చేసిన శిబిరంలో మహిళా కండక్టర్లు బైఠాయించి యాజమాన్యానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. అనంతరం కార్మికులంతా కలిసి డిపో ముందు మధ్యాహ్నా భోజన సమయంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు గిరి మాట్లాడుతు యాజమాన్యం కార్మికులపై పనిభారం మోపుతుందని మండిపడ్డారు. యజమాన్యం దిగివచ్చేవరకు రిలేదీక్షలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ఆమరణ నిరాహార దీక్షకు కూడా పూనుకుంటామని ఆయన తేల్చిచెప్పారు.

స్పృహ తప్పి పడిపోయిన మహిళా కండక్టర్

నిరాహార దీక్షలో పాల్గొన్న శ్రీలత అనే మహిళ కండక్టర్ స్పృహ తప్పి పడిపోయింది. వెంటనే టీఎంయూ డిపో సెక్రెటరీ గిరిధర్, సిబ్బంది ఆమెను బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యచికిత్సలు చేయించారు. కార్మికుల్లో ఎవరికి ఏమి జరిగినా ఊరుకునేది లేదని వారు తేల్చి చెప్పారు. తక్షణమే యాజమాన్యం దిగివచ్చి తమ డిమాండ్లను పరిష్కరించాల్సిందేనని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.



డిపో ముందు ధర్నా చేస్తున్న ఆర్టీసీ కార్మికులు

తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించాలి

● నిజామాబాద్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు దొరబాబు డిమాండ్

బీర్కూర్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిజామాబాద్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు దోరబాబు డిమాండ్‌చేశారు. ఆదివారం బీర్కూర్ మండల కేంద్రానికి ఆయన విచ్చేశారు. ఆయన సమక్షంలో దళితమోర్చా, గిరిజన మోర్చా అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీర్కూర్ మండల దళిత మోర్చా అధ్యక్షుడిగా రాము, గిరిజన మోర్చ మండల అధ్యక్షుడిగా తారాచంద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు దోరబాబు వారికి నియమక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి రాకముందు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలంటు ఆందోళనలు చేశారన్నారు. అధికారంలోకి వచ్చాక మాటమార్చారని ఆయన మండిపడ్డారు. ఎంఐఎంను సంతృప్తి పరిచేందుకోసం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరపకుండా పక్కన పెట్టడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ప్రజలు నైజాం పాలనలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని ఆయన గుర్తుచేశారు. ఆ కష్టాల నుంచి ఆనాడు లాల్‌బహాదూర్‌శాస్త్రి సైనిక చర్య చేపట్టి తెలంగాణప్రజలకు స్వేచ్ఛా స్వతంత్ర్యాలు కల్పించారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. సెప్టెంబర్ 17న బీజేపి ఆధ్వర్యంలో గ్రామగ్రామాన జాతీయ జెండాలను ఆవిష్కరించి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ప్రదీప్, నాయకులు పైడిమల్లి లక్షినారాయణ, లక్ష్మారెడ్డి, గంగన్న, నవీన్, హాన్మండ్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దొరబాబు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు కొలిక్కివస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లు లాభిస్తాయి. మెయిల్స్, శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్టేషనరీ, ఏజెన్సీలు, మార్కెటింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్‌లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నాహాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రేపు పిట్లంలో టీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి సమావేశం

బిచ్కుంద: టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశం మంగళవారం పిట్లంలో నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రావు దేశాయ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ నియోజకవర్గ సమావేశం జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అధ్యక్షతన జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు ప్రతీ ఒక్కరు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

మురికినీటిలో కాలనీవాసుల జీవనం

● బిచ్కుందలో అధ్వానంగా మురికి కాలువలు ● డ్రైనేజీ నిర్మాణాలు లేక రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు



ఇంటి చుట్టు మురికి నీరు ఇలా.. రోడ్డుపై ప్రవహిస్తున్న దృశ్యం

బిచ్కుంద: మండల కేంద్రంలోని 13వ వార్డులో డ్రైనేజీలు లేక మురికినీరు నివాసపు ఇళ్ల చుట్టు ప్రజలు అవస్థలు పడుతున్నారు. కాలనీవాసులను పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వచ్చిందంటె కురిసిన వర్షపునీరు మురికికాల్వలలో ప్రవహించి నీరు అంతా రహదారులపై నిలిచి నడవలేని పరిస్థితి ఉంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత పది సంవత్సరాలుగా ప్రతీ వర్షకాలం కాలనీప్రజలు డ్రైనేజీలు లేక పడుతున్న ఇబ్బందులు గ్రామపంచాయతీ అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేసిన పట్టించుకోకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. 13వ వార్డులో మురికి కాలువల నిర్మాణం చేపట్టాలని ఎన్నిసార్లు కాలనీ ప్రజలు సంబంధిత అధికారులకు గోడు వినిపించిన ఫలితం లేదన్నారు. కాలనీలో డ్రైనేజీలు లేక నివాసపు ఇళ్ల చుట్టు చేరిన మురికి నీటి కారణంగా విపరీతమైన దోమలు వ్యాపించి అనారోగ్యానికి గురై ఆసుపత్రి భారిన పడుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. మురికి గుంతలలో చిన్న పిల్లలు పలుమార్లు పడి అస్వస్థతకు గురవుతున్నా పాలకులకు, అధికారులకు చీమ కుట్టినట్లైన లేదని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీలు లేక 13వ వార్డులో ప్రజలు పడుతున్న అవస్థలను దృష్టిలో పెట్టుకోని ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

బతుకమ్మ చీరల పంపిణీకి పకడ్బందీగా ఏర్పాట్లు

మద్నూర్: దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణి కార్యక్రమం కోసం మండలంలో రెవెన్యూ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. మద్నూర్ మండలంలో సెప్టెంబర్ 18నుంచి 20వరకు ఆయా గ్రామాల్లో బతుకమ్మ చీరల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ చీరల పంపిని రేషన్ డీలర్ల ద్వారా లబ్దిదారులకు అందజేయనున్న దృష్ట్య ఉప తహసీల్దార్ ప్రమోద్ ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలో తెల్లరేషన్‌కార్డు వివరాలు, వారి కుటుంబంలో 18సంవత్సరాలు నిండిన మహిళల వివరాలను సేకరిస్తున్నారు. గ్రామాల్లోని రేషన్ దుకాణాల్లో, మహిళలకు బతుకమ్మ చీరలను సెప్టెంబర్ 20నుంచి పంపిణీ చేయనున్నారు.



ఆడపడుచులకు అందజేయనున్న చీరెలు

ఇంటర్వ్యూ

పక్క రాష్ట్రాలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం



రాంచందర్ పటేల్, కంట్రోలర్ ఆర్టీసీ బస్టాండు, బిచ్కుంద

ఆంధ్రజ్యోతి: బిచ్కుంద బస్టాండు నుంచి హైదరాబాద్‌కు ఎన్ని బస్సులు నడుస్తాయి?

కంట్రోలర్: బిచ్కుంద బస్టాండ్ నుంచి మహారాష్ట్ర, హైదరాబాద్ 2డిపో, నారాయణ్‌ఖేడ్, బాన్సువాడ డిపోల బస్సుల ద్వారా ప్రయాణికులు హైదరాబాద్ వెళ్లేందుకు 25 బస్సులు నడుస్తాయి.

ఆంధ్రజ్యోతి: ఇతర రాష్ట్రాలకు బిచ్కుంద మీదుగా వెళ్లే బస్సులు ఏవి?

కంట్రోలర్: బిచ్కుంద బస్టాండ్ నుంచి కర్నాటకలోని ఔరాద్, మహారాష్ట్రలోని దెగ్లూర్, హానేగావ్ లకు బస్సులు వెళ్తాయి.

ఆంధ్రజ్యోతి: మండలంలో కొన్ని గ్రామాలకు బస్సుల సౌకర్యం లేదు. దీనిపై మీ సమాధానం.?

కంట్రోలర్: రోడ్లు కలిగిన అన్ని గ్రామాలకు పల్లెవెలుగు బస్సులు నడుస్తాయి. డోంగ్లి, ఖద్గాం వైపురోడ్డు పూర్తయిన తర్వాత బస్సులు నడిపిస్తాం

ఆంధ్రజ్యోతి: ప్రయాణికులకు బస్టాండులో వసతుల కల్పనకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

కంట్రోలర్: బస్టాండులో ప్రయాణికులకు వసతులను త్వరలోనే కల్పిస్తాం. పనులు జరుగుతున్నాయి.

లెన్స్ స్టోరీ

బస్టాండు మలుపు వద్ద ప్రమాదకరంగా గుంత



మలుపు వద్ద ఉన్న గుంత ఇలా..

బిచ్కుంద మండలకేంద్రంలోని ఆర్టీసి కొత్త బస్టాండ్‌లోకి వెళ్లే మూల మలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న డ్రైనేజీ గుంతతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

(-బిచ్కుంద)

జనావాసాల మధ్య ట్రాన్స్‌ఫార్మర్‌లు



జనవాసాల మధ్య ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

మద్నూర్: ప్రజలు నివసించే జనావాసాల మధ్య ప్రమాదకరమైన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు భయందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఆయా గ్రామాల ప్రజలు ట్రాన్స్‌కో అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. మద్నూర్ మండలంలో పలు గ్రామాలతో పాటు మండల కేంద్రంలోని గాంధీచౌక్ ప్రాంతంలో జనాలు ఉండే స్థలంలో ట్రాన్స్‌ఫార్మర్ ఉండడంతో ప్రజలు భయందోళన చెందుతున్నారు. ట్రాన్స్‌కో అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షం కురుస్తున్న సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ నుంచి జిగెల్, జిగెల్‌మంటు మంటలు వస్తున్నాయని అవి ఏ ప్రమాదానికి దారి తీస్తాయోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌లను గ్రామం బయట ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

నిత్యపూజలందుకుంటున్న గణనాథుడు

బాన్సువాడ టౌన్: పట్టణంలోని పలు కాలనీల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద నిర్వాహకులు ప్రతినిత్యం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నిర్వాహకులు మండపాలను రోజుకో తీరున స ర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. విద్యుత్‌దీపాలతో మండపాలను అలంకరించారు. సాయంత్రం ఆయా కాలనీల ప్రజలు మండపాల వద్దకు చేరుకుని వేద మంత్రోచ్ఛరణల మధ్య గణనాథుడికి పూజలు చేపడుతున్నారు. అనంతరం దాండియా నృత్యాలు చేస్తు సరదసరదాగా గడుపుతున్నారు.



బాన్సువాడలోని గణనాథుడు

జాతీయ రహదారిపై గుంతలు.. ప్రయాణికులకు ఇక్కట్లు

పిట్లం: మండల కేంద్రంలో జాతీయ రహదారిపై అంబేద్కర్ చౌరస్తా వద్ద మూడు రోజులుగా కురిసిన వర్షానికి రోడ్లు ధ్వంసం కావడంతో వాహనదారులు ప్రమాదపు అంచున ప్రయణిస్తున్నారు. నిత్యం వేలకొలది వాహనాలు ప్రయణించే ఈ దారిపై భారీగా గుంతలు ఏర్పడడంతో వాహనదారులకు ప్రమాదాలు తప్పడం లేదు. ఈ గుంతలతో ప్రాణాపాయాలు జరగకముందే అధికారులు మరమ్మతులు నిర్వహించి వాహనదారుల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.



జాతీయ రహదారిపై ఏర్పడ్డ గుంతలు

వైశ్య గణేశ్ మండపం వద్ద కుంకుమార్చన



పిట్లంలో కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు

పిట్లం: మండల కేంద్రంలో వైశ్య భవనంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన గణపతి వద్ద ఆదివారం మహిళలు మహాగణపతికి సామూహిక కుంకుమార్చన వైభవంగా నిర్వహించారు. వైశ్యసంఘం 25వ సంతాలు పూర్తి కావడంతో నిత్యం మండపం వద్ద అన్నదానం, రాత్రి అల్పాహారం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మండపాన్ని హరితవనంలా తీర్చిదిద్ది ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈనెల 29న గణపతి హోమం కార్యక్రమం సామూహికంగా నిర్వహించనున్నట్లు గణేశ్ మండప అధ్యక్షుడు ఉడుగుల లక్ష్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత, వైశ్యయూత్ సభ్యులు గంగమల్లేశం, రామకృష్ణ, చంద్రశేఖర్, ఉప్పుల ప్రేమ్, కోట సిద్దులు, కృష్ణ, గంగసుధాకర్, కుమార్, పత్తి సతీష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి ముస్తాబైన ప్రభుత్వ భవనాలు


పిట్లం: మండల కేంద్రంలో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ భవనాలు ప్రారంభానికి ముస్తాబు అవుతున్నాయి. రేపు జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే చేతుల మీదుగా ప్రారంభించేందుకు అధికారులు ముమ్మరం చేస్తున్నారు. మండల కేంద్రంలో పశువైద్యశాల, గ్రామసచివాలయం భవనం, సహాకార సంఘ గిడ్డంగిలను రంగులతో ప్రారంభానికి తిర్చిదిద్దుతున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా మండల కేంద్రంలో ఒకే ప్రాంతాలో ఈ మూడు భవనాలు నిర్మించారు. ఈ భవనాల ప్రారంభంతో పూర్తిస్థాయిలో అధికారులు సేవలు అందిస్తారని ప్రజల నమ్మకం.



మండలంలోని నూతన పశువైద్యశాల

"పెళ్ళిచూపులు" ఫేమ్ "విజయ్ దేవరకొండ" నటించిన **YOUTHFUL ENTERTAINER**

SUPER HIT... నేడే చూడండి



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15

తారకరామ - కాచిగూడ 10.45,2.15,5.45,9.15
సత్యం - అమీర్‌పేట్ 11.30,2.30,6.30,9.30
వైజయంతి - నాచారం 10.45,2.00,5.45,9.00
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
ALANKAR **అలంకార్** - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

గణేష్ ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00 Fully Renovated with 2K Projectionతో గొప్ప ప్రారంభ చిత్రం

PRASADS ఎ/సి - 9.15,10.30,12.45,4.00
6.45,10.15 బిగ్‌స్క్రీన్: 9.00,7.30PM
PVR INORBIT MALL 10.00,10.55,1.25,4.45,7.05,11.00
PVR RK COMPLEX బంజారాహిల్స్ 10.15,4.00,7.10,11.10
PVR CENTRAL MALL పంజాగుట్ట 10.00,1.10,4.40,7.55,11.00
PVR FROUM MALL 10.00,11.00,12.45,3.45,4.15,6.45,7.15,10.20,11.00
INOX 10.25,12.50,3.55,6.10,7.15,10.00
INOX 10.05,1.45,3.35,6.10,9.50

Cinemas AMEERPET అమీర్‌పేట్ 10.00,1.50,7.20,10.55
Cinemas SHAMEERPET శామీర్‌పేట్ 10.05,1.40,4.25,10.50
Cinépolis KUKATPALLY 10.30,1.30,4.30,7.20,10.30
Cinépolis 10.10,12.20,1.35,4.10,7.00,10.10
Cinépolis ATTAPUR 10.10,12.20,1.35,4.10,7.00,10.10
TIVOLI SECUNDERABAD 10.00,1.25,4.10,7.20,10.45
Cine Planet 9.50,1.25,4.05,7.15,10.35
దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.00,7.30,11.00

ఇ.సి.ఐ.ఎల్ రోడ్ 10.45,2.00,5.45,9.00
ASIAN 9.50,1.15,4.00,7.05,10.15,10.30
ASIAN CINEPRIDE మూసాపేట్ - 2.15,6.00,9.45
ASIAN 9.50,1.15,4.05,7.15,10.45
ASIAN 10.00,1.25,4.10,7.00,10.30
ASIAN RADHIKA 9.50,1.25,4.00,7.00,10.35
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్-10.45,2.15,5.45,9.15

Cinetown మియాపూర్ - 10.45,2.15,5.45,9.15
BVK MULTIPLEX L.B.NAGAR ఎల్.బి.నగర్ - 9.45,1.10,7.00,10.30
ASIAN SHAH SHAHENSHAH చింతల్ - 10.45,5.45,9.30
ASIAN హన్మకొండ 9.50,1.00,4.10,7.00,10.30
GEETHA ASIAN నిజామాబాద్ 9.50,1.15,4.00,7.25,10.45
ప్రతీమ మల్టీప్లెక్స్ - కరీంనగర్
ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్

శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.45,3.00,6.45,10.00
శ్రీరాములు 70 ఎంఎం ఎ/సి - మూసాపేట్ 11.30AM
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి/శ్రీలత కాంప్లెక్స్ - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
శ్రీరామా - బహుదూర్‌పుర 11.15,2.30,5.45,9.00
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 10.45,2.15,5.45,9.15
BRహైటెక్ - మాదాపూర్ 11.00,2.45,6.00,9.45
విమల్ ఎ/సి - బాలానగర్ 10.45,2.15,5.45,9.15

ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.00,5.45,9.00
గెలాక్సీ 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.006.00,9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,9.00
INDIRA CINEMAS **రామకృష్ణ** 70 ఎ/సి - అబిడ్స్ 11.00,2.30

శ్రీసాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
MUKTA A2 **రామకృష్ణ** 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 6.00,9.15
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.15,6.00,9.15
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎబొల్లారం 11.00,2.00,6.00,9.00
రంగా ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
కళ్యాణి ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

దేవి 70 ఎ/సి - వరంగల్
నర్తకి 70 ఎ/సి - ఖమ్మం
నటరాజ్ - ఆదిలాబాద్
రాజా ఎ/సి - కరీంనగర్
గంగినేని ఎ/సి - మెదక్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - సిసిసి క్రాస్ రోడ్స్

శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
రాజేష్ ఎ/సి - గోదావరిఖని
లక్ష్మీ 70 ఎ/సి - సిరిసిల్లా
హరిహర ఎ/సి - జమ్మికుంట
సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

మహేశ్వరి - కొత్తగూడెం
శాంతి ఎ/సి - పాల్వంచ
విజయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ ఎ/సి - ఇల్లందు
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
సత్యభాస్కర్ - మణుగూరు
వాసవి ఎ/సి - మధిర

సితార ఎ/సి - సంగారెడ్డి
శ్రీనివాస ఎ/సి - నర్సాపూర్
మహేశ్వరి - సదాశివపేట్
యాదగిరి ఎ/సి - గజ్వేల్
బృందావన్ ఎ/సి - వనపర్తి
సాయిబాబా - షాద్‌నగర్
సత్యలక్ష్మి ఎ/సి - అచ్చంపేట్
నవరంగ్ ఎ/సి - గద్వాల్

శ్రీరామ - నాగర్‌కర్నూల్
మనోహర్ - నారాయణ్‌పేట్
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
వెంకటేశ్వర - కొల్లాపూర్
పార్థసారధి - కల్వకుర్తి
భువనేశ్వరి ఎ/సి - ఐజా

రఘునాథ - దేవరకద్ర
రాఘవేంద్ర - మక్తాల్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
ముకుంద్ ఎ/సి - మేడ్చల్
శ్రీనివాస ఎ/సి - కోదాడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్

సాయిబాబా - హుజూర్‌నగర్
శ్రీనివాస - చౌటుప్పల్
దేవి ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్
శైలజా ఎ/సి - వికారాబాద్
శాంతమహల్ - తాండూర్
లక్ష్మి ఎ/సి -శంకర్‌పల్లి

మణికంఠ ఎ/సి - చేవెళ్ళ
స్వర్ణ కళామందిర్ - జనగాం
Fully Renovated with 2K Projection with Luxury seats
భవాని ఎ/సి - ఖాజీపేట్
రాంరాజ్ - నర్సంపేట్
ఆనంద్ - భూపాల్‌పల్లి
వెంకటరామ - మహబూబాబాద్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మీ 70 ఎ/సి - మర్రిపెడ

కాకతీయ - పరకాల
సందీప్ ఎ/సి - గంగావతి
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
యాదగిరి ఎ/సి - గజ్వేల్
సంగీత 70 ఎ/సి - పెద్దపల్లి
మహేశ్వరి ఎ/సి - ఆర్మూర్
శ్రీనివాస ఎ/సి - భీంగల్
KFC





దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

- PRASADS ఎ/సి - 1.15,4.15,10.45
- PVR ఎ/సి - 1.35,7.20,10.20
- PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
- PVR - పంజాగుట్ట 1.45,4.30,10.20
- PVR 10.30,2.20,4.30,7.35,10.45
- INOX ఎ/సి - 2.00,4.35,10.15
- INOX ఎ/సి - కాచిగూడ 1.55,8.10
- Cinemas AMEERPET అమీర్‌పేట్ - 1.40,7.40
- Cinemas SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 7.40
- Cinépolis కూకట్‌పల్లి 11.30,5.00,10.20
- Cinépolis ఎ/సి - 10.35,4.50,11.00
- Cinépolis ఎ/సి - 1.30,10.20
- Cine Planet కొంపల్లి 10.50,7.00,10.20
- దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00
- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15
- ASIAN ఉప్పల్ 1.20,4.40,10.20
- ASIAN - కూకట్‌పల్లి 4.50,7.50
- ASIAN - అత్తాపూర్ 1.30,10.20
- ASIAN RADHIKA రాధిక - కాప్రా 4.45,10.30
- MULTIPLEX BVK ఎల్.బి.నగర్ - 11.00,4.30
- ASIAN శ్రీదేవి - హన్మకొండ
- GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
- SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్

- SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00
- శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
- వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
- లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15
- గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 | షెహన్ షా - హెచ్ఎంటి చింతల్ 9.30
- టివోలి మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15
- సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM
- గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
- మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
- SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
- సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
- స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
- వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
- కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00

జెమిని కాంప్లెక్స్- వరంగల్	కృష్ణప్రియ ఎ/సి - కోదాడ	రంగా 70 ఎ/సి - వనపర్తి	మురళీ డీలక్స్ - జమ్మికుంట
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	సీతారామా - మణుగూరు	భవాని 70 ఎ/సి - పరిగి	దేవి 70 ఎ/సి - జడ్చర్ల
సాయికృష్ణ - కరీంనగర్	విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం	కేజేఆర్ ఎ/సి భువనగిరి	మహేశ్వరి - నారాయణ్‌పేట్
శ్రీనివాస - మహబూబ్‌నగర్	అలంకార్ - సూర్యాపేట	విమల్ ఎ/సి - సిరిసిల్ల	కళాంజలి ఎ/సి - ఇల్లందు
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	వెంకటేశ్వర - నల్గొండ		

సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

- PRASADS ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45
- PVR మాదాపూర్ 10.30,1.20,7.10,10.50
- PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35
- PVR ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50
- PVR 10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM
- INOX బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20
- INOX కాచిగూడ - 12.35,5.10,10.00PM
- Cinemas ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40
- Cinemas ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55
- Cinépolis 11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM
- Cinépolis 11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM
- Cinépolis 11.10, 8.00 తమిళ్: 4.50,10.30
- TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45
- సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM
- దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30
- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
- ASIAN ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
- లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
- ASIAN - కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
- ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
- ASIAN RADHIKA రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
- ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
- Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
- ASIAN షెహన్ షా - చింతల్ 11.30,2.45
- ASIAN - హన్మకొండ 10.30,4.40,7.05
- GEETHA ASIAN - నిజామాబాద్ 10.40, 4.40PM
- SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 సినిమాస్ - వరంగల్ 12.45,3.30,9.30

- MULTIPLEX BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.30
- SVC మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.15
- సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
- గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
- శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
- నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
- ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
- స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00
- కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
- శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
- శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00
- మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహుదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల	పద్మనాభ - రాయచూర్
కిన్నెరసాని - ఖమ్మం	వెంకటేశ్వర - తొర్రూర్	శివే 70 ఎ/సి - గంగావతి
సాయికృష్ణ ఎ/సి - కోదాడ	సినీమ్యాక్స్ - జహీరాబాద్	కూడలిసంఘమేశ్వర - సింధనూర్
శాంతి ఎ/సి - కామారెడ్డి	శ్రీనివాస ఎ/సి - తాండూర్	అపర్ణ 70 ఎ/సి - మాన్వి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	అశోకా - నిజామాబాద్	శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
శాంతి ఎ/సి - మర్రిపెడ	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	సువర్ణ - నారాయణ్‌ఖేడ్
సాయికృష్ణ ఎ/సి - పరిగి	రాజశ్రీ ఎ/సి - రాయకల్	లక్ష్మి - మహబూబాబాద్
వెంకటేశ్వర - తిరుమలగిరి		



అంజలి - సికింద్రాబాద్

- PVR - కూకట్‌పల్లి
- Cinépolis - కూకట్‌పల్లి
- Cinemas - అమీర్‌పేట్
- Cine Planet - కొంపల్లి
- అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట
- లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
- తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
- శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమనగల్
- విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం
- ASIAN శ్రీదేవి మల్టీప్లెక్స్ ఎ/సి - హన్మకొండ
- GEETHA ASIAN గీతా మల్టీప్లెక్స్ ఎ/సి - నిజామాబాద్
- వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మర్రిపెడ
- వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి

పోచారం ప్రాజెక్టుకు జలకళ

ఆయకట్టు రైతుల్లో ఆనందం

నాగిరెడ్డిపేట : ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పోచారం ప్రాజెక్టు నీటితో నిండి నిండుకుండలా మారింది. పోచారం ప్రాజెక్టు పొంగి పొర్లడానికి కేవలం 3 ఇంచ్‌ల నీరు మాత్రమే తక్కువుంది. ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 20.5 అడుగులు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 20.2 అడుగుల నీరు చేరింది. పోచారం ప్రాజెక్టు కేపాసిటీ 1.82 టీఎంసీ కాగా ప్రస్తుతం ప్రాజెక్టు 1.79 టీఎంసీ నీరు వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టు ఆయకట్టు రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. పోచారం ప్రాజెక్టులోకి ప్రస్తుతం లింగంపేట వాగుద్వారా 2,800ల క్యూసెక్కులా వరద నీరు వచ్చి చేరుతుండగా పోచారం ప్రాజెక్టు ప్రధాన కాలువ ద్వారా శుక్రవారం నాడు పంటసాగు కోసం నీటిని విడుదల చేశారు. ఈ ప్రధాన కాలువ ద్వారా ప్రస్తుతం 200 క్యూసెకుల్లా నీరు విడుదల చేస్తుండగా ప్రాజెక్టులోకి వచ్చే వరద నీరు ఉధృతంగా వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో వరద నీరు భారీగా వస్తున్నందునా ఆదివారం రాత్రి వరకైనా లేదా సోమవారం తెల్లవారునైనా పోచారం ప్రాజెక్టు పూర్తిగా నిండి పొంగి పొర్లే సూచనలు ఉన్నాయి. గత సంవత్సరం ప్రాజెక్టును పరిశీలిస్తే 23 సెప్టెంబర్‌లో ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి పొంగిపొర్లింది.



కౌలాస్‌నాలా ప్రాజెక్టు నీటి మట్టం

దీంతో గత సంవత్సరం ప్రాజెక్టు ఆయకట్టుకు చెందిన ఏజోన్ రైతులకు నీటిని అందించారు. దీంతో ఏజోన్ చెందిన మండలంలోని భూములు సుమారు 6వేల ఎకరాల వరకు రైతులు వరి పంటను సాగు చేశారు. పోచారం ప్రాజెక్టును గత నిజాం ప్రభుత్వం 1822 సంవత్సరంలో నిర్మించింది. నాగిరెడ్డిపేట, ఎల్లారెడ్డి మండలాలకు వరప్రదాయిని అయినటువంటి ఈ పోచారం ప్రాజెక్టు ద్వారా 2 మండలాలకు చెందిన వివిధ గ్రామాలకు చెందిన సుమారు 15వేల ఎకరాల వరకు పంటలు సాగు చేస్తుంటారు. ఈమండలాలకు పోచారం ప్రాజెక్టు ప్రధాన ఆధారం. ఇటీవల వర్షాలు సకాలంలో కురవకపోవడంతో ఆయకట్టు భూములన్ని బీడు భుములుగా ఉండగా కొన్ని గ్రామాల రైతులు ఆయకట్టు కింద చెరువుల ఆధారంతో వరి పంటను సాగు చేశారు. వర్షాల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో వరుణదేవుడు కరుణించడంతో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా పోచారం ప్రాజెక్టు నీటితో నిండింది. ప్రాజెక్టు నీటిని విడుదల చేయాలని రైతులు అధికారులకు కోరడంతో శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి చేతుల మీదుగా నీటి పారుదల అధికారులు ప్రాజెక్టు ప్రధాన కాలువ నుంచి ఖరీఫ్ పంట సాగు కోసం నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు నీటితో నిండినందున ఎల్లారెడ్డి ఆర్డీవో దేవెందర్‌రెడ్డి ప్రాజెక్టును సందర్శించి నీటి మట్టాన్ని పరిశీలించారు. పర్యాటకుల రాక క్రమంగా పెరుగుతోంది.



పోచారం ప్రధాన కాలువ వద్ద నీటి మట్టాన్ని పరిశీలిస్తున్న ఎల్లారెడ్డి ఆర్డీవో దేవేందర్‌రెడ్డి

పోచారం వద్ద 101 కొబ్బరి కాయలు కొట్టిన మనోహర్‌రెడ్డి

నాగిరెడ్డిపేట : పోచారం ప్రాజెక్టు పూర్తిగా నిండడంతో రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి ఆదివారం ప్రాజెక్టును సందర్శించి గంగమ్మకు 101 కొబ్బరికాయలను కొట్టారు. ప్రాజెక్టు నీటితో నిండి రైతుల పంటలు కలకళాడితే గంగమ్మకు 101 కొబ్బరి కాయలు కొడతానని ఆయన మొక్కుకున్నట్లు తెలిపారు. వరుణదేవుడు కరుణించి పోచారం ప్రాజెక్టు నీటితో నిండడంతో రైతుల పంటలకు మేలు చేకూరడంతో గంగమ్మకు మొక్కుతీర్చుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట ఉపసర్పంచ్ లక్ష్మికాంతం, నాగిరెడ్డిపేట మాజీ సర్పంచ్ నారాగౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు సుధాకర్, మల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న కౌలస్‌నాలా నీటిమట్టం..

జుక్కల్ : కౌలస్‌నాలా ప్రాజెక్టు నీటి మట్టం పెరుగుతుందని ప్రాజెక్టు జేఈ రాజ్ కమల్ అన్నారు. ఎగువ భాగంలో వర్షాలు కురుస్తున్నందున ప్రాజెక్టులోకి 394 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుందని ప్రాజెక్టు పూర్తిస్థాయి 458 మీటర్లు(1.237 టిఎంసీ) ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం 455.50మీటర్లు (0.711టీఎంసీ)లు ఉందని ఆయన అన్నారు. వర్షపాతం 2.20 మీ.మీలు ప్రాజెక్టులో నమోదైనట్లు పేర్కొన్నారు. ఎగువ భాగంలో వర్షాలు కురుస్తూ ఉంటే మరిన్ని క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుందన్నారు.

విద్యార్థులు భవిష్యత్తుకు బంగారుబాట వేసుకోవాలి : కలెక్టర్

కామారెడ్డి : విద్యార్థులు మంచిగా చదువుకుని భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని కలెక్టర్ సత్యనారాయణ వసతి గృహ విద్యార్థులకు సూచించారు. ఆదివారం ఆయన కామారెడ్డి జిల్లా కేంద్రంలో గిరిజన బాలుర,బాలికల వసతి గృహాలను కలెక్టర్ సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు కలెక్టర్ పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థుల సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. బాలికల వసతిగృహంలో ఇంటర్, డిగ్రీ కళాశాల విద్యార్థినులతో మాట్లాడారు. విద్యార్థులకు ఆరు సూత్రాలను ప్రశ్నల రూపంలో అడిగి వాటికి జవాబులు తెలుసుకున్నారు. వారి ఇంటిలో ఏ సమస్య ఉందని, సమాజంలో ఎదుర్కోంటున్న సమస్య, హాస్టల్ చదువుకోవడం ఇబ్బందులు, జీవితంలో ఏమి అవదలచుకున్నావు, రోజుకు ఎన్ని సార్లు కోపం వస్తుంది అలాంటి ప్రశ్నలపై అభిప్రాయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో వంటకాల పరిస్థితిని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత వసతి గృహ సంక్షేమాధికారి స్వప్నను వంటకాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు.



బాలుర వసతి గృహంలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

బాలికలు మంచిగా చదువుకుని భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేశారు అనంతరం గిరిజన బాలుర కళాశాల వసతి గృహాన్ని సందర్శించారు. పరిసరాలను, సంబంధిత రిజిస్ట్రార్‌లను తనిఖీ చేశారు. హజరు రిజిస్ట్రార్‌లోని వివరాలకు, బాలుర వివరాలకు తేడా ఉండడాన్ని వార్డెన్ పవన్‌ను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమాధికారి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'వెన్నెల్లో ఆడపిల్ల' షార్ట్‌ఫిల్మ్ చిత్రీకరణ

● 17న కొత్త చిత్రానికి ఆడిషన్స్

కామారెడ్డి రూరల్ : సుచన్ ఫిలిమ్స్ పతాకంపై నిర్మిస్తున్న వెన్నెల్లో ఆడపిల్ల షార్ట్ ఫిల్మ్ చిత్రీకరణ ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు చంద్రశేఖర్ పుట్ట మాట్లాడుతూ.. కామారెడ్డి పట్టణంలోని అఖిల హాస్పిటల్, రాజారెడ్డి గార్డెన్‌తో పాటు మండలంలోని లింగాపూర్ ఎస్పీఆర్ పాఠశాల, దేవునిపల్లిలోని వైస్ ఎంపీపీ కృష్ణాజీరావు, చిన్నోళ్ల గోపాల్‌రావులకు చెందిన పంట పొలాలు, గార్డెన్‌లలో చిత్రం చిత్రీకరణ నిర్వహించినట్లు తెలిపారు. త్వరలోనే చిత్రాన్ని విడుదల చేయడం జరుగుతుందన్నారు. చిత్రంలో నటించిన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు, అడగగానే లోకేషన్స్ ఇచ్చిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా తాను ఇప్పటికే చాలా మంది కొత్త నటీనటులకు అవకాశాలు కల్పించానని, ఆసక్తిగల మరింత మందికి అవకాశాలు కల్పించేందుకు సెప్టెంబర్ 17న కామారెడ్డిలో ఆడిషన్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్‌కార్డులతో మంజీరా డిగ్రీ కాలేజీ వద్ద గల క్లిక్ కంప్యూటర్‌లో సంప్రదించాలన్నారు.